RNI. APTEL/2008/25441,POSTAL NO. G/RNP/TS/MBN-03/2021-2023





# సత్యవార్త

SATYAVARTHA TELUGU DAILY

మహబూబ్‌నగర్ ఆదివారం, ఏప్రిల్12,2026 సంపుటి : 18 సంచిక: 91 పేజీలు 8 వెల 2/-


# వెనక్కు తగ్గని ఇరాన్..
# షరతులకు అంగీకరిస్తేనే చర్చలని స్పష్టీకరణ!





పాక్ వేదికగా యూఎస్-ఇరాన్ చర్చలపై నీలి నీడలు కమ్ముకున్నాయి. తన షరతుల విషయంలో ఇరాన్ వెనక్కు తగ్గట్లేదని అంతర్జాతీయ మీడియాలో తాజాగా కథనాలు వెలువడ్డాయి. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇతర టీమ్ సభ్యులు ఇస్లామాబాద్‌లో కాలుపెట్టి నాలుగు గంటలకు పైనే అవుతున్నా ఇప్పటికీ ఇరాన్ బృందంతో నేరుగా సమావేశం కాలేదని తెలుస్తోంది. నేరుగా సమావేశాలు జరిగే అవకాశం తక్కువగా ఉన్న నేపథ్యంలో పాక్ ద్వారా పరోక్ష చర్చలు ప్రారంభం కావొచ్చన్న అంచనాలు ఉన్నాయి. అయితే, ఇందుకు కూడా ఇరాన్ కొన్ని షరతులు విధించినట్టు తెలుస్తోంది. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఇప్పటికే జేడీ వాన్స్‌తో సమావేశమయ్యారు. మరోవైపు, ఇతర పాక్ ఉన్నతాధికారులు అటు యూఎస్ అధికారులతో పాటు ఇరాన్ అధికారులతో కూడా వేర్వేరుగా సమావేశం అయినట్టు తెలుస్తోంది. ఈ మీటింగ్స్‌లో ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బాఘెర్, విదేశాంగ శాఖ మంత్రి అరాగ్చీ కూడా పాల్గొన్నారు. ఇక పాక్ సాయంతో చర్చలు ప్రారంభించాలంటే ముందుగా లెబనాన్‌పై దాడులు ఆగాలని ఇరాన్ స్పష్టం చేసిందని సమాచారం. ఇజ్రాయెల్, లెబనాన్ మధ్య కాల్పుల విరమణ జరగాలని షరతు విధించింది. ఖతార్‌తో పాటు ఇతర దేశాల్లోని బ్యాంకుల్లో స్తంభింపచేసిన తమ ఆస్తులపై తక్షణం ఆంక్షలను ఎత్తేయాలని ఇరాన్ కోరింది. ఈ నేపథ్యంలో తదుపరి యూఎస్, పాక్, ఇరాన్ దేశాలు చర్చలను ఎలా ముందుకు తీసుకెళుతాయోనన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది.

ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్

యూఎస్, ఇరాన్‌ల మధ్య ఇస్లామాబాద్ వేదికగా చర్చలు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. చర్చలకు ముందే ఇరాన్ పలు షరతులు విధించిందన్న వార్తల నేపథ్యంలో దాదాపు ఐదు గంటల ఆలస్యంగా చర్చలు ప్రారంభం అయ్యాయి. ఈ నేపథ్యంలో యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక హెచ్చరికలు చేశారు. ఇరాన్‌లో నిజాయతీ ఎంత ఉందో గమనిస్తుంటానని అన్నారు. చర్చల ఫలితం ఎలా ఉంటుందో తాను చెప్పలేనని కూడా అన్నారు. ఈ సందర్భంగా ఇరాన్‌పై ట్రంప్ విమర్శలు గుప్పించారు. ఇరాన్‌ను విఫలమవుతున్న దేశంగా అభివర్ణించారు. దౌత్యం విఫలమైతే యూఎస్ తన పంథాను పూర్తిగా మార్చుకుంటుందని అన్నారు. ఇరాన్‌తో మరింత కఠినంగా వ్యవహరించే అవకాశం ఉందని పరోక్షంగా సంకేతాలిచ్చారు. 'సమీప భవిష్యత్తులోనే హోర్ముజ్ తెరుచుకుంటుంది' అని కూడా చెప్పారు. హోర్ముజ్‌కు ప్రత్యామ్నాయాలు ఉన్న విషయాన్ని కూడా ప్రస్తావించారు. ఇక యూఎస్‌తో తమ ప్రభుత్వ చర్చలు కొనసాగుతాయని ఇరాన్ ప్రభుత్వ మీడియాలోనూ వార్తలు వెలువడ్డాయి. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం, ఇస్లామాబాద్‌లో దిగాక కూడా వాన్స్ బృందం ఇరాన్‌తో చర్చలు ప్రారంభించలేదు. ఇరాన్ విధించిన షరతులు, పరస్పర అపనమ్మకం కారణంగా చర్చలు ఆలస్యంగా ప్రారంభమైనట్టు సమాచారం. నేరుగా చర్చలు జరపడం సాధ్యం కాని పక్షంలో పాక్ మధ్యవర్తిగా త్రైపాక్షిక చర్చలు జరిగే అవకాశం ఉన్నట్టు కూడా అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.

# అంతరాలు లేని సమాజ నిర్మాణం కోసం నిరంతర కృషి



హైదరాబాద్ : మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి సందర్భంగా రవీంద్రభారతిలో నిర్వహించిన వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొని నివాళులు అర్పించారు. పూలేరి ఆశయాలకు అనుగుణంగా, అంతరాలు లేని సమాజ నిర్మాణం కోసం మన ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. రాష్ట్రంలో ఫ్యూడల్ శక్తులు మళ్లీ ఏకమవ్వాలని చూస్తున్నాయి; బహుజనులందరూ ఐక్యంగా నిలిచి సామాజిక న్యాయం అందించే ఈ ప్రజా ప్రభుత్వాన్ని కాపాడుకోవాలని అన్నారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పు లక్ష్యంగా బడ్జెట్లో విద్యాశాఖకు 13.5% నిధులు కేటాయించి, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా 100 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ద్వారా అంతర్జాతీయ స్థాయి విద్య అందిస్తున్నాం. ప్రతి నియోజకవర్గంలో ?15 కోట్లతో సకల సౌకర్యాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నాం. విద్యార్థుల సంక్షేమం కోసం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నాం. వారి ఆరోగ్యం, పోషణ దృష్ట్యా డైట్ చార్జీలను 40%, కాస్మోటిక్ చార్జీలను 200% పెంచాం. జూన్ 2 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో 20 లక్షల మంది విద్యార్థులకు ఉదయం అల్పాహారం పథకాన్ని ప్రారంభిస్తున్నాం. అలాగే ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరిస్తున్నామని అన్నారు. బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42% రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆమోదించాలి. అలాగే, 2011 జనాభా లెక్కల ఆధారంగా మాత్రమే నియోజకవర్గాల పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాల ఉనికికే ముప్పు వాటిల్లుతుంది.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత..రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మం రూరల్, ఏప్రిల్ -11, సత్యవార్త : పేద ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రాధాన్యత అని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శనివారం ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి మంగళగూడెం గ్రామంలో 2 కోట్ల 50 లక్షల రూపాయల వ్యయంతో కొత్తూరు నుండి కాచిరాజుగూడెం రోడ్డు, స్లాబ్ కల్వర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత పర్యటనలో ఈ ప్రాంతంలో వరదల సమస్యను స్వయంగా పరిశీలించి ప్రజలకు ఇచ్చిన హామీని నేడు నెరవేర్చినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ కల్వర్టు నిర్మాణం నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.గడిచిన రెండు సంవత్సరాల మూడు నెలల్లో 64 కోట్ల 92 లక్షల రూపాయల అభివృద్ధి నిధులు తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ నిధులతో సీసీ రోడ్లు, తాగునీటి సౌకర్యాలు, సీసీ డ్రెయిన్లు తదితర పనులు చేపట్టినట్లు అన్నారు. మిగిలి ఉన్న సీసీ రోడ్లు, డ్రెయినేజ్ పనులను కూడా త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు.పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత అని మంత్రి తెలిపారు. పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతులకు 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ, రైతు భరోసా, ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు 500 రూపాయలు బోనస్, వ్యవసాయ యంత్రాలకు సబ్సిడీ వంటి పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మొదటి దశ ఇళ్లను ఇప్పటికే మంజూరు చేసినట్లు, త్వరలో రెండో దశ ఇళ్లను కూడా మంజూరు చేస్తామని తెలిపారు. ప్రతి అర్హులైన లబ్ధిదారునికి ఇల్లు అందించే వరకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రతిపక్షాలు అడ్డంకులు సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, ప్రభుత్వ దృష్టి ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమం పైనే ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, పాలేరు నియోజక వర్గ ప్రత్యేక అధికారి రమేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రిజర్వేషన్లు రాజకీయ లబ్ధి కోసం కాదు.. మహిళా సాధికారత కోసమే



మహిళా రిజర్వేషన్ల అంశం కేవలం రాజకీయ క్రెడిట్ కోసం కాదని, అది భారతీయ మహిళల గౌరవానికి, ప్రాతినిధ్యానికి, వారి హక్కులకు సంబంధించిన అంశమని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ పదేపదే చేస్తున్న విమర్శలపై ఆయన మండిపడుతూ, దేశ మహిళలకు ఇప్పుడు కావలసింది ఆచరణాత్మక ఫలితాలే తప్ప, అమలుకు నోచుకోని వాగ్దానాలు కావని హితవు పలికారు. ఈ మేరకు ఆయన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకి బహిరంగ లేఖ రాశారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు కాంగ్రెస్ డిమాండ్ వల్ల రాలేదని, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం దృఢ సంకల్పం వల్లే సాధ్యమైందని ధర్మేంద్ర ప్రధాన్ గుర్తు చేశారు. గత 25 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ అంశాన్ని చర్చలకే పరిమితం చేయకుండా, 106వ రాజ్యాంగ సవరణ ద్వారా లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు మూడో వంతు రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం చేశామని ఆయన వివరించారు. ఇది కేవలం ప్రతిపాదన కాదని, ప్రస్తుతం భారత రాజ్యాంగంలో భాగమని ఆయన స్పష్టం చేశారు. రిజర్వేషన్ల




# ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు



**ఖమ్మం, ఏప్రిల్ 11 , సత్య వార్త,**

మహాత్మ జ్యోతిబాపూలే 200 వ జయంతిని పురుష్కరించుకొని మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు మొదటగా ఎల్లుట్ల సైదులు జ్యోతిబాయ్ పూలే చిత్రపటానికి మాల ధారణ చేశారు , తదుపరి తను మాట్లాడుతూ నైతిక ధైర్యం నిరంతర సత్య అన్వేషణ సామాజిక శ్రేయస్ పట్ల అచంచలమైన అంకితభావం గల బోసిన ఉదాత జీవితం తను జ్యోతిబాపూలేది ఎన్నో ఉద్యమాలకు సారధిగా సారథ్యం వహించి,తను,చిరస్మరణీయులయ్యారని ఆయన రేకెత్తించిన సరికొత్త ఆశలు దేశ జనాల్లో నింపిన ఆత్మవిశ్వాసం అని నాగరికత పరిణామ క్రమంలో ఆయన చేసిన ఆసమానమైన సేవలు నేటికి లక్షలాది మందికి స్ఫూర్తిగా అందిస్తున్నాయని సైదులు అన్నారు తదుపరి పంబ సూర్య మాట్లాడుతూమహాత్మా జ్యోతిబాపూలే జ్ఞానం కొందరి గుత్తాధిపత్యం కాదని ఆ శక్తి అందరికీ అందాలని స్పష్టంగా గుర్తించారని అనేకులు అక్షరం జ్ఞానం అందని ద్రాక్షగా ఉన్న ఆ కాలంలోనే బాలికల కోసం విద్యా అవకాశాలు లేని వర్గాల కోసం పాఠశాలను తెరిచి విద్యా విప్లవానికి నాంది పలికిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే అని కొనియాడారు,సీనియర్ జర్నలిస్ట్ టి, భద్రం,మాట్లాడుతూ నేడు జరిగే ఆయన దిశతాబ్ది జయంతి ఉత్సవాలు ప్రారంభ వేళ ఆయన ఆశయాలకు పునరంకితం కావటమే మనం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళులని తెలిపారు ఇప్పటికీ వారి జన్మించి రెండు వందల ఏళ్ళు గడుస్తున్నా మహాత్మ జ్యోతిరావు పూలే గతకాలపు శక్తి గానే కాకుండా నవభారత భవితకు మార్గదర్శక నిలిచారు అన్ని అయన తెలిపారు,నివాళు లు అర్పించిన వారిలోసీనియర్ జర్నలిస్ట్ ఎల్లుట్ల సైదులు, డా" పంబసూర్య , నంద్యాల శివాజీ, రామచంద్ర, ప్రసాద్, వీరభద్రం, పి,రవి, సంజయ్ ,లక్ష్మణ్ , తదితరులు జర్నలిస్టు మిత్రులు పాల్గొన్నారు,

# క్లాక్ టవర్ వద్ద నిర్వహించిన అవగాహన ర్యాలీలో పాల్గొన్న : కలెక్టర్ ఖుష్బూ గుప్తా, ఎస్పీ జానకి





**సత్య వార్త మహబూబ్‌నగర్**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా ఔషధ నియంత్రణ పరిపాలన (డి.సి.ఏ) శాఖ ఆధ్వర్యంలో శనివారం మహబూబ్‌నగర్ క్లాక్ టవర్ వద్ద నిర్వహించిన అవగాహన ర్యాలీలో జిల్లా కలెక్టర్ కలెక్టర్ ఖుష్బూ గుప్తా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, ఎస్.పి. డి.జానకితో కలిసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం క్లాక్ టవర్ నుంచి తెలంగాణ చౌరస్తా వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. "ఔషధ నియంత్రణ బలోపేత దినోత్సవం" అనే థీమ్‌తో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజల్లో నాణ్యమైన ఔషదాల వినియోగం, అలవాటు కలిగించే మందుల దుర్వినియోగాన్ని నివారించడం, సురక్షితమైన, నాణ్యమైన ఔషధాలను అందించడం, మాదకద్రవ్యాల వ్యసనం వాటి దుష్ప్రభావాల మీద విస్తృత స్థాయిలో అవగాహన కల్పించారు. ర్యాలీలో పోలీస్ శాఖ ఈగల్ టీమ్ అధికారులు, ఔషధ నియంత్రణ శాఖ సిబ్బంది,కెమిస్ట్ లు, మెడికల్, ఫార్మసీ కళాశాలల విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విద్యార్థులు నినాదాలుఆ చేస్తూ, ప్లే కార్డు లు ప్రదర్శిస్తూ మత్తు పదార్థాల వినియోగం, మాదకద్రవ్యాల వ్యసనం, వాటి దుష్ప్రభావాలు, అలాగే యాంటీబయాటిక్స్‌ను అధికంగా వాడడం వల్ల కలిగే ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. తర్వాత తెలంగాణ చౌరస్తా, శివం కన్వెన్షన్ హాల్ లో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారుఈ కార్యక్రమంలో డి.ఎస్.పి.వెంకటేశ్వర్లు, జిల్లా ఔషధ నియంత్రణ శాఖ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా రీజియనల్ అసిస్టెంట్ డైరెక్టర్ దినేష్ కుమార్,వన్ టౌన్ సి. ఐ.అప్పయ్య, టూ టౌన్ సి. ఐ. ఇజాజ్ అహ్మద్, అధికారులు, పోలీసు శాఖ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల వ్యవస్థ చికిత్స వార్డు ప్రారంభం, అదనపు కలెక్టర్




**వనపర్తి సత్యవార్త బ్యూరో (ఏప్రిల్ 11)**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల వ్యసన చికిత్స వార్డును ప్అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్ ప్రారంభించారు. యువత మాదకద్రవ్యాల వైపు మల్లకుండా భవిష్యత్తుపై దృష్టి సారించి చక్కగా చదువుకోవాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్ సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా యాంటీ డ్రగ్స్ "డ్రగ్స్ ను నిర్మూలిద్దాం" అనే కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిజిహెచ్ లో మాదకద్రవ్యాలకు బానిసైన వారికి చికిత్స ఇచ్చేందుకు ఏర్పాటు చేసిన ఎడిక్షన్ ట్రీట్మెంట్ ఫెసిలిటీ వార్డును అదనపు కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల వైపు మల్లకుండా భవిష్యత్తుపై దృష్టి సారించి చక్కగా చదువుకోవాలని సూచించారు. నేటి యువతే రేపటి దేశ భాగ్యవిధాతలని, డ్రగ్స్ వల్ల శారీరక ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా, మానసిక వికాసం ఆగిపోయి యువ బంగారు భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశం ఉంటుందన్నారు. డ్రగ్స్ రహిత సమాజం నిర్మించడం కేవలం ప్రభుత్వంలేదా పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు స్నేహితులు ఒకరిపై ఒకరు నిఘా ఉంచుకుని, ఎవరైనా తప్పుదారి పడితే వారిని ప్రేమతో మార్చడానికి ప్రయత్నించాలన్నారు. వైద్య వృత్తి ఎంతో గొప్పదని వైద్యులు సమాజానికి ఉపయోగపడేవిధంగా పని చేయాలన్నారు. ఈ సందర్భంగా యాంటీ డ్రగ్స్ అంశంపై నిర్వహించిన క్విజ్ మరియు వ్యాసర చిన్న పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ బాలాజీ నాయక్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, సూపరిండెంట్ అరుణకుమారి, ఈగల్ విభాగం డిఎస్పి హరిచంద్ర రెడ్డి, వైద్య విద్యార్థులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో అవినీతి బయటపెడతాం : ఎమ్మెల్యే

## - జూన్ 23న సీఎం రేవంత్ రెడ్డి మిడ్జిల్ పర్యటన

## - ఉమ్మడి మిడ్జిల్, ఉర్కొండ అభివృద్ధికి భారీ నిధులు -- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

**సత్య వార్త జడ్చర్ల, ఏప్రిల్ 11:**

మిడ్జిల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 65 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, జడ్చర్ల నియోజకవర్గంలో దాదాపు ప్రతి గ్రామానికి, తండాలకు బీటి రోడ్లను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, ట్రిబుల్ ఐటీ కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను మంజూరు చేయడం ద్వారా పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు కృషి చేస్తోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూన్ 23న మిడ్జిల్ మండల కేంద్రానికి రానున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఆ రోజు మిడ్జిల్ మండలం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందుతుందని అన్నారు. ఉమ్మడి మిడ్జిల్, ఉర్కొండ మండలాల అభివృద్ధికి భారీ ఎత్తున నిధులను సీఎం మంజూరు చేస్తారని స్పష్టం చేశారు. అలాగే, మిడ్జిల్ మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణంలో సుమారు 42 లక్షల రూపాయల అవినీతి జరిగిందని, ఉ



ర్కొండలో కూడా ఇదే పరిస్థితి నెలకొన్నదని ఆరోపించారు. ఈ అంశంపై త్వరలోనే పూర్తి ఆధారాలతో ప్రజల ముందుకు తీసుకువస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలోచావీజ మార్కెట్ చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి , ఎమ్మార్వో ,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలి

## -కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

## -ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే మొక్కజొన్న పంటకు గిట్టుబాటు ధర రాకపోవడం

## -సరైన సమయంలో కొనుగోలు కేంద్రాలను నిర్మించకపోవటమే, రైతన్నకు ఈ బాధలు

## -గిట్టుబాటు ధర దక్కేంతవరకు ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొస్తాం

## -బిజెపి మండల అధ్యక్షుడు పాగార్తి సుధాకర్

**ఖమ్మం ,ఏప్రిల్ 11 ,సత్యవార్త**

నేలకొండపల్లి మండలం మూటపురం గ్రామంలో మొక్కజొన్నల రైతులను కలిసిన బిజెపి పార్టీ నాయకులు.. రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో నిర్లక్ష్యం వహిస్తోందని, దీనివల్ల రైతులు దళారులకు తక్కువ ధరకే పంటను అమ్ముకుని నష్టపోతున్నారని బీజేపీ నేతలు విమర్శించారు. సకాలంలో కేంద్రాలు తెరవకపోవడం వల్ల వాతావరణ పరిస్థితులతో పంట నష్టం జరుగుతుందని, వెంటనే కొనుగోలు కేంద్రాలు తెరిచి మద్దతు ధర కల్పించాలని బిజెపి మండల అధ్యక్షుడు పాగార్తి సుధాకర్ డిమాండ్ చేశారు. ఈ విషయంపై కిసాన్ జిల్లా మోర్చా అధ్యక్షుడు చావా కిరణ్ మాట్లాడుతూ. ప్రభుత్వాన్ని విమర్శిస్తూ. కేంద్రాల ఆలస్యం కారణంగా మొక్కజొన్న కోతలు మొదలై పది,రోజులు దాటినా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదు. దళారుల దోపిడీ క్వింటాలుకు రూ. 2400 మద్దతు ధర తక్కువ ధరకే రైతులు బయట రూ. 1700-1800లకే అమ్ముకుంటున్నారు. రైతులకు ప్రభుత్వం అండగా నిలవాలని, తక్షణమే కొనుగోలు కేంద్రాలను విస్తృతంగా ఏర్పాటు చేయాలని బీజేపీ కిసాన్ జిల్లా మోర్చా నాయకులు. చావా కిరణ్ విమర్శించారు. బిజెపి పాలేరు ఇన్చార్జి నున్న రవి మాట్లాడుతూ. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో నిర్లక్ష్యం వహిస్తోందని, దీనివల్ల రైతులు దళారులకు తక్కువ ధరకే పంటను అమ్ముకుని నష్టపోతున్నారని బీజేపీ నేత విమర్శించారు. సకాలంలో కేంద్రాలు తెరవకపోవడం వల్ల వాతావరణ పరిస్థితులతో పంట నష్టం



జరుగుతుందని, వెంటనే కొనుగోలు కేంద్రాలు తెరిచి మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్రాల ఆలస్యం కారణముగా,మొక్కజొన్న కోతలు మొదలై పది రోజులు దాటినా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదు. దళారుల దోపిడీ క్వింటాలుకు రూ. 2400 మద్దతు ధర దక్కక, రైతులు బయట రూ. 1700-1800లకే అమ్ముకుంటున్నారు. బీజేపీ నేత డిమాండ్ చేస్తూ రైతులకు అండగా నిలవాలని, తక్షణమే కొనుగోలు కేంద్రాలను విస్తృతంగా ఏర్పాటు చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్ దీనికి భిన్నంగా, ప్రభుత్వం ఖమ్మం వంటి జిల్లాల్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందని, రైతులకు మద్దతు ధర కల్పిస్తున్నామని అధికార కాంగ్రెస్ ప్రతినిధులు పేర్కొంటున్నారు. ఖమ్మం వంటి జిల్లాల్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందని, రైతులకు మద్దతు ధర కల్పిస్తున్నామని అధికార కాంగ్రెస్ ప్రతినిధులు పేర్కొంటున్నారు అని మాటల వరకే చేతల్లోలేదని పేర్కొన్నారు.

# జ్యోతి బా పూలే అడుగు జాడల్లో నడవాలి

## - పేట కలెక్టరేట్ లో ఘనంగా మహాత్మా జ్యోతి బా పూలే జయంతి వేడుకలు



**సత్య వార్త నారాయణ పేట**

మహాత్మా జ్యోతి బా పూలే అడుగు జాడల్లో మనమంతా నడవాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్ లో జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి బా పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈవేడుకలకు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి బా పూలే చిత్ర పటానికి పూల మాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం ఏప్రిల్ 11న మహాత్మా జ్యోతి బా పూలె జయంతి వేడుకలు అధికారికంగా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. పూలే సామాజిక సంస్కర్తగా, సమానత్వానికి చేసిన సేవలను స్మరించుకుంటూ ఈ వేడుకలు జరుపుకుంటున్నామన్నారు. బాలికల విద్యకు ప్రాధాన్యత ఇచ్చిన తొలి సంస్కర్తల్లో పూలే ఒకరని, కులవ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేసి, సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి సి వెల్ఫేర్ అధికారి అబ్దుల్ ఖలీల్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, బీసీ వెల్ఫేర్ కార్యాలయ ఉద్యోగులు ముస్తఫా, శివ, పూజారి, వసతి గృహాల వార్డెన్లు రేణుక, మంజుల, నిర్మలా, రాజేశ్వరి, యాదయ్య, రజక సంఘం నాయకులు మడివాల్ కృష్ణా,వివిధ కుల సంఘాల నాయకులు, బీసీ వెల్ఫేర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సజావుగా కొనసాగుతున్న పదో తరగతి మూల్యాంకనం

## -ఇప్పటి వరకు 99675 జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తి : డీఈఓ రమేష్ కుమార్

**సత్య వార్తా నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11**

పదో తరగతి పరీక్షల జవాబుపత్రాల మూల్యాంకనం సజావుగా జరుగుతోందని, అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో ప్రక్రియ కొనసాగుతోందని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో ఈనెల 1వ తేదీ నుండి కొనసాగుతున్న పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకన కేంద్రాన్ని తనిఖీ ఆయన చేశారు. వివిధ సబ్జెక్టులకు సంబంధించి జరుగుతున్న మూల్యాంకన ప్రక్రియను నిశితంగా పరిశీలించారు. మూల్యాంకనంలో పాల్గొన్న ఎగ్జామినర్ల పనితీరును పరిశీలించారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మూల్యాంకన ప్రక్రియ కోడింగ్, డీ కోడింగ్ సజావుగా నిర్వహించాలని సూచించారు. మార్గదర్శకాలకు అనుగుణంగా మూల్యాంకన ప్రక్రియ సజావుగా నిర్వహించేలా పలు సూచనలిచ్చారు. మౌలిక వసతులు, భద్రతా చర్యలు, రికార్డుల నిర్వహణ, మార్కుల నమోదు ప్రక్రియ తదితర అంశాలను పరిశీలించారు. నేటి వరకు 99675 పదో తరగతి జవాబు పత్రాలను మూల్యాంకనం పూర్తి చేయడం



జరిగిందన్నారు. తెలుగు, ఇంగ్లీష్, హిందీ, గణితం సబ్జెక్టుల జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియ పూర్తి అయ్యిందని, బయోసైన్స్ సబ్జెక్టుకి సంబంధించిన జవాబు పత్రాల డీకోడింగ్ ప్రక్రియ ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. నేటి వరకు 1,36,291 జవాబు పత్రాలు జిల్లాకు వచ్చాయని ఈనెల 13వ తేదీన జరగనున్న సోషల్ పరీక్ష అనంతరం జిల్లాకు కేటాయించిన జవాబు పత్రాలు రానున్నట్లు డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు. మూల్యాంకన కేంద్రంలో కురుమయ్య, రాజశేఖర్ రావు, లతదేవి, సత్యనారాయణ రెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్ల శెట్టి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు



**సత్య వార్త మహబూబ్ నగర్**

జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మా జ్యోతిబా ఫూలే జయంతి వేడుకల సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో పద్మావతి కాలనీలోని గ్రీన్ బెల్ట్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి శనివారం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, మేయర్ గుమ్మాల మమత తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. మహాత్మా జ్యోతిబా పూలే సమసమాజ నిర్మాణానికి కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త అని, ఆధునిక యుగంలో కుల నిర్మూలన ఉద్యమానికి బీజం నాటిన సామాజిక విప్లవ యోధుడని, ఆయన చూపిన దారిలో మనమందరం నడవాలని, ఆయన ఆశయాలను సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. మేయర్ జి మమత మాట్లాడుతూ జ్యోతిబా ఫూలే సమాజంలో ఉన్న అసమానతలను రూపుమాపేందుకు, లింగవివక్షను నిర్మూలించి మహిళల చదువుకు బీజం వేసిన గొప్ప సామాజిక వేత్త అని కొనియాడారు. ఆయన చూపిన దారిలో మనమందరం నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్ని సంస్కరణలు తెచ్చినా నేటికి సమాజంలో అక్కడక్కడ కుల వివక్ష, లింగ వివక్ష కనిపిస్తుందని, వాటిని నిర్మూలించడానికి మనమందరం కలిసి పనిచేయాలని, జ్యోతిబా పూలే కలలుగన్న సమసమాజ నిర్మాణానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మూడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహా రెడ్డి, బి.సి కుల సంఘాల నాయకులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సత్యవార్త

## సంపాదకీయం

ఆదివారం, ఏప్రిల్12,2026


# అన్ని రంగాలపై యుద్ధప్రభావం

పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు కేవలం భౌగోళిక రాజకీయాలకే పరిమితం కాలేదు.అవి గ్లోబల్ సప్లై చైన్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. యుద్ధం అనేది మానవ సమాజానికి అత్యంత ప్రమాదకరం. చరిత్రలో జరిగిన ప్రపంచ యుద్ధాలు అపార నష్టాన్ని మిగిల్చాయి. యుద్ధం వల్ల కేవలం రెండు దేశాలకే కాదు, మొత్తం ప్రపంచానికే కోలుకోలేని నష్టం జరిగి ఆర్థిక సంక్షోభంలోకి అనివార్యంగా నెట్టబడతాయి. యుద్ధం వల్ల జరిగే ప్రధాన నష్టం ప్రాణనష్టం. లక్షలాది మంది సైనికులు, సాధారణ ప్రజలు తమ ప్రాణాలను కోల్పోతారు. అనేక కుటుంబాలు తమ బంధువులను కోల్పోయి దుఃఖంలో మునిగిపోతాయి. రెండోది ఆర్థిక నష్టం. యుద్ధం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింటుంది. పరిశ్రమలు, వ్యవసాయం నిలిచిపోతాయి. ప్రభుత్వాలు రక్షణ ఖర్చుల కోసం భారీగా నిధులు ఖర్చు చేయాల్సి వస్తుంది.మూడవది మౌలిక సదుపాయాల నష్టం. యుద్ధ సమయంలో రహదారులు, వంతెనలు, భవనాలు ధ్వంసమవుతాయి. విద్యుత్, నీటి సరఫరా వంటి అవసరమైన సేవలు నిలిచిపోతాయి. నాలుగోది శరణార్థుల సమస్య. యుద్ధం కారణంగా ప్రజలు తమ ఇళ్లను వదిలి ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. ఫలితంగా ఇరాన్?లో ఇప్పటికే ప్రజలు సంక్షోభంలో బతుకుతున్నారు.ప్రపంచ చమురు వాణిజ్యంలో 20 శాతం, భారతదేశ ముడి చమురు దిగుమతుల్లో 50 శాతం వాటా కలిగిన హోర్మూజ్ జలసంధి ప్రస్తుతం ఒ ప్రమాదకరమైన మలుపులో ఉంది. జల సంధి అధికారికంగా మూసివేయకపోయినా అక్కడ పెరిగిన ఇన్సూరెన్స్ రేట్లు, దాడులకు భయంతో షిప్పింగ్ కార్యాకలాపాలు స్తంభించిపోయాయి. దాదాపు 4500 భారతీయ ఎగుమతిదారులు, 1800 మంది దిగుమతిదారులు ఈ మార్గంపై ఆధారపడి ఉన్నారు. షిప్పింగ్ కంపెనీలు ఇప్పుడు వార్ రిస్క్ సర్ఛార్జ్, ఎమర్జెన్సీ ఫ్యూయల్ సర్ఛార్జ్ వంటి కొత్త పన్నులను విధిస్తున్నాయి. దీని వల్ల కంటైనర్ రవాణా ఖర్చు ఏకంగా రెండు వేల నుంచి మూడు వేల డాలర్ల వరకు పెరిగింది షిప్పింగ్ ఆలస్యం వల్ల వస్తువులు చేరడానికి పట్టే సమయంలో మరో పది నుంచి ఇరవై రోజులు పెరుగుతోంది. ఆసియాలోనే అతి పెద్ద ఆటోమొబైల్ విడిభాగాల మార్కెట్ అయిన ఢిల్లీలోని కశ్మీర్ గేట్‌లోని పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ముడి చమురు ధరలు పెరగడం వల్ల ప్లాస్టిక్, రబ్బర్, ప్యాకేజింగ్ మెటీరియల్స్ ధరలు పెరిగాయి. మార్కెట్ నిపుణుల ప్రకారం విడిభాగాల తయారీ ఖర్చు 25 శాతం నుంచి 50 శాతం వరకు పెరిగింది. మరోవైపు ఇంధన ధరల పెరుగుదల వల్ల ఫ్యాక్టరీల్లో కార్మికులు స్వగ్రామాలకు తరలిపోతుండటంతో ఉత్పత్తి కుంటుపడింది. రబ్బర్ విడిభాగాల తయారీ ఖర్చు పది నుంచి 16 రూపాయలకి పెరగగా, ముడి చమురు ధరల పెరుగుదల వల్ల ప్లాస్టిక్ వస్తువుల ధరలు రెట్టింపు అవుతున్నాయి. దీనికి తోడు హుర్మూజ్ జలసంధి వద్ద సుమారు 2,300 పెట్రోలియం కంటైనర్లు నిలిచిపోవడం వల్ల సప్లై పూర్తిగా దెబ్బతింది. కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచి తయారీదారులు ధరలను పెంచడం అనివార్యమని ప్రకటించారు. ముడిసరుకుల ధరలు పెరగడం వల్ల కార్లు, టీవీలు, ఏసీలు, రిఫ్రిజిరేటర్ల ధరలు ఐదు శాతం నుంచి ఆరు శాతం వరకు పెరగనున్నాయి. మెర్సిడెస్ బెంజ్, ఆడి వంటి సంస్థలు ఇప్పటికే రెండు శాతం ధరల పెంపును ప్రకటించాయి. షూస్, ప్లాస్టిక్ ఆధారిత దుస్తుల ధరల 8 శాతం నుంచి 12 శాతం వరకు పెరిగే అవకాశం ఉంది.వాహన తయారీ సంస్థలు పాండమిక్ సమయంలో చేసినట్టుగానే క్రైసిస్ మేనేజ్‌మెంట్ టీమ్‌లను ఏర్పాటు చేస్తున్నాయి. అల్యూమినియం, కాపర్, ఎలక్ట్రానిక్ విడిభాగాల కోసం ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకునే మార్గాలను అన్వేషిస్తున్నాయి. అయినప్పటికీ భారత్ విడిభాగాలు దిగుమతుల్లో చైనా వాటా 30 శాతంగా ఉంది. జర్మనీ, దక్షిణ కొరియా నుంచి కూడా దిగుమతులు పెరుగుతున్నప్పటికీ, ప్రస్తుతం పరిస్థితుల్లో ధరల నియంత్రణ అనేది తయారీదార్లకు ఒక సవాల్‌గా మారింది. నేటి పరిస్థితులు చూస్తుంటే 1970 నాటి అంతర్జాతీయ సంక్షోభాన్ని గుర్తు తెస్తుందని నిపుణులు చెబుతున్నారు. కేవలం చమురు మాత్రమే కాదు, టైల్స్, పేపర్, పెట్రోకెమికల్ ఉత్పత్తులపై ఆధారపడిన పరిశ్రమలు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి.పశ్చిమాసియాలో జరుగుతున్న ఇరాన్, అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం గత నెల రోజులుగా తీవ్రస్థాయిలో కొనసాగుతూ ప్రపంచ ఆర్థిక వ్యవస్థను తీవ్ర సంక్షోభంలోకి నెట్టింది. యుద్ధంపై అమెరికా ఇప్పటికే 27 బిలియన్ డాలర్లు ఖర్చు చేసింది. యుద్ధానికి ప్రతి సెకనుకు 10,300 వేల డాలర్స్ ఖర్చు అవుతున్నాయి, ఆయుధాలకు, 320మిలియన్, విమానాలకు 245 మిలియన్, నేవీకి 155 మిలియన్, రక్షణ వ్యవస్థకు 95 మిలియన్ డాలర్లు, దీనివలన భవిష్యత్ లో అమెరికా ఎదుర్కొనే సంక్షోభం గ్రహించి అమెరికా చరిత్రలో తొలిసారి 50 రాష్ట్రాలలో 'నో కింగ్ నో వార్' నినాదంతో లక్షలాది ప్రజలు నిరసన వ్యక్తం చేశారు, ఇరాన్, ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాలు యుద్ధం ముగియాలని కోరుకుంటున్నాయి. కానీ అమెరికా అవలంబిస్తున్న విధానాల వలన యుద్ధం ఇప్పట్లో ముగిసే అవకాశాలు కనిపించడం లేదు.హోర్మూజ్? జలసంధి తెరిచేందుకు ప్రయత్నిస్తే ఉద్రిక్తతలు మరింత పెరుగుతాయి. నాటో కూటమిని ట్రంప్ మద్దతు కోరినా సానుకూల స్పందన లేదు. దీనితో అమెరికా దిక్కు తోచని పరిస్థితుల్లో కూరుకుపోయిందని అర్థమవుతోంది. ఇరాన్, ఇజ్రాయెల్ ఇతర గల్ఫ్ దేశాలు అనేక రకాల నష్టాలు ఎదుర్కొంటున్నాయి. తిరిగి కోలుకోవడానికి ఎన్ని ఏండ్లు పడుతుందో చెప్పలేం. అమెరికా సైనిక స్థావరాల మీద ఇరాన్ దాడులు చేయడం కొనగిస్తూనే వుంది. పైగా అమెరికాకు చెందిన 18 కంపెనీలపై దాడులు చేస్తామని హెచ్చరించడంతో లక్షలాది ఉద్యోగులు తమ ప్రాణాలను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. అమెరికా మద్దతుతో ఇజ్రాయెల్ ఇరాన్ పై నిరంతర దాడులు చేస్తోంది, అయితే యుద్ధంతో ఎలాంటి సంబంధం లేని భారతదేశం తీవ్ర ఇబ్బందులు పడుతోంది. అన్ని రంగాలలో సంక్షోభం నెలకొంది. యుద్ధ ప్రభావంతో తగ్గిన నౌకల రవాణా వల్ల ముడి సరుకు దిగుమతి తగ్గి రెట్టింపు స్థాయిలో ధరలు పెరిగాయి. ఒక్క ఫార్మా రంగంలోనే మార్చినెలలో రూ. 5000 కోట్లు నష్టం జరిగింది అని అంచనా వేస్తు న్నారు. చమురు, గ్యాస్ ధరల పెరుగుదల, ఆహార పదార్థాల కొరత, వలన సామాన్య ప్రజలకు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు తప్పని పరిస్థితి. వ్యవసాయ రంగంలో కూడా తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది.

# సమాజ సంస్కరణకు మార్గదర్శకుడు మహాత్మ జ్యోతిరావు పూలే

### - మహిళా విద్యకు పునాది వేసిన మహనీయుడు

### -పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన ఎస్పీ డి.జానకి



**సత్య వార్త మహబూబ్ నగర్**

మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొని మహాత్మ పూలే సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే భారతదేశంలో సామాజిక సంస్కరణలకు పునాది వేసిన మహానుభావుడని తెలిపారు. కుల వివక్ష, అసమానతలకు వ్యతిరేకంగా ఆయన నిరంతరం పోరాడారని, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు.ముఖ్యంగా మహిళల సాధికారత కోసం ఆయన చేసిన కృషి అపారమని ఎస్పీ తెలిపారు. ఆ కాలంలో మహిళలకు విద్య అనేది అందుబాటులో లేకపోయినప్పటికీ, మహిళలు చదువుకుంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని విశ్వసించిన మహాత్మ పూలే తన సతీమణి సావిత్రిబాయి పూలే తో కలిసి బాలికల కోసం తొలి పాఠశాలను ప్రారంభించడం ద్వారా చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు.అలాగే బాల్యవివాహాలు, స్త్రీలపై అన్యాయం, అణచివేతలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ మహిళలకు సమాన హక్కులు కల్పించాలని ఆయన చేసిన పోరాటం నేటికీ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. మహిళా విద్య, స్వాభిమానం, సమానత్వం అనే విలువలు ప్రతి ఒక్కరూ పాటించాల్సినవని సూచించారు.ప్రజలకు సేవ చేయడం పోలీసు శాఖ ప్రధాన కర్తవ్యమని, మహాత్మ పూలే ఆశయాలకు అనుగుణంగా సమానత్వం, న్యాయం పరిరక్షణలో కట్టుబడి పనిచేయాలని ఎస్పీ పోలీసు సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పి చీదీ రత్నం, ఐజ=దీ ఋూా రమణా రెడ్డి, =× కృష్ణయ్య మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే ఆశయాలు కొనసాగిద్దాం

### - డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్

**సత్య వార్త మహబూబ్ నగర్**

భావిభారత తరానికి విద్యాప్రధాత మహాత్మా జ్యోతిరావుపూలే ఆశయాలను కొనసాగిద్దామని డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ అన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి సంజీవ్ ముదిరాజ్, ఇతర నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదే విధంగా స్థానిక పద్మావతీకాలనీలోని పూలే విగ్రహానికి పూలమాలలు వేశారు. డీసీసీ అధ్యక్షులు మాట్లాడుతూ. జ్యోతిరావుపూలే విద్యాభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని కొనియాదారు. అంటరాని తనం నిర్మూలన, కులవివక్షత, మహిళ విద్యకు కృషి చేసిన జ్యోతిబాపూలే మహానీయుడని అన్నారు. ఇంట్లో ఒక్క మహిళ చదువుకుంటే ఆ ఇంట్లో మొత్తం విద్యావంతులు అవుతారని నమ్మిన వ్యక్తి పూలే అని అన్నారు. తెలంగాణాలో రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి



కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, డిసిసి ఉపాధ్యక్షులు బెక్కరి మధుసూదన్ రెడ్డి, అధికార ప్రతినిధి కంచిమి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి రాములుయాదవ్, నాయకులు సుభాష్ ఖత్రి, గంజి ఆంజనేయులు, గోనెల శ్రీనివాసులు, పీర్ సాదిక్, రవికుమార్, ఎండి.తాహెర్, ఉమేర్ కొత్వాల్, బండి మల్లేష్ చందు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పూలే ఆశయాలను కొనసాగిద్దాం

### - జిల్లా క్యాంప్ ఆఫీస్ పర్యవేక్షకులు అడ్వకేట్ బుచ్చన్న

**వనపర్తి సత్యవార్త బ్యూరో) ఏప్రిల్ 11)**

సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, విద్యారంగ అభివృద్ధికి మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన కృషి చిరస్మరణీయమంటూ శనివారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను పురస్కరించుకొని జ్యోతిరావు పూలేకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.?ఈ సందర్భంగా క్యాంప్ ఆఫీస్ పర్యవేక్షకులు అడ్వకేట్ బుచ్చన్న మాట్లాడుతూ సమాజంలో ఉన్న అసమానతలను తొలగించి, మహిళా విద్య కోసం తొలి అడుగు వేసిన గొప్ప సంస్కర్త పూలే అని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని



పేర్కొన్నారు.?ఈ కార్యక్రమంలో క్యాంపు ఆఫీస్ సభ్యులు నాయకులు తదుపరులు పాల్గొని పూలే సేవలను స్మరించుకున్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుక



**శ్రీరంగాపూర్/ వనపర్తి, ఏప్రిల్ 11 (సత్య వార్త) :**

శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘం సహాయ కార్యదర్శి జె. రాము, ప్రధాన కార్యదర్శి జి. క్రాంతి కుమార్, కోశాధికారి బి. అశోక్ తదితరులు ముందుండి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎం. మద్దిలేటి , ఉపసర్పంచ్ కళ్యాణి ఖాజా మాట్లాడుతూ, మహిళల విద్యాభివృద్ధికి మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన సేవలు దేశానికి ఆదర్శమని కొనియాడారు. పూలే దంపతులు విద్యా ప్రాచుర్యానికి చేసిన కృషి వల్లే అనేక మంది మహిళలకు విద్యావకాశాలు లభించాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గూడెం ఎల్లస్వామి, మాజీ ఉపసర్పంచ్ ఆర్పీ బిసన్న, మాజీ వార్డు సభ్యుడు బోలమోని ఆంజనేయులు, మాజీ సంఘ అధ్యక్షులు జె. బుచ్చన్న, కె. నారాయణ, డి. శ్రీనివాసులు, సుమన్, జి. శ్రీనివాసులు, జి. చరణ్, జి. శివ, కె. వెంకటేష్, జూదం శివకుమార్, జె. వెంకటేష్, సద్దు, సాయి, ఆటో డ్రైవర్లు, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించండి, డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ సాయినాథ్ రెడ్డి,

**వనపర్తి సత్యవార్త బ్యూరో (ఏప్రిల్ 11)**

వేసవి ఎండలు తీవ్ర రూపం దాల్చుతున్నందున ప్రతి ఒక్కరు కూడా జాగ్రత్తలు పాటించాలని డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ సాయినాథ్ రెడ్డి అన్నారు.వేసవి ఎండలు విజ్రుభిస్తున్నందున నేపథ్యశీలో డిఎంఅండ్ హెచ్ ఓ శనివారం సత్యవార్త బ్యూరోతో మాట్లాడుతూ వేసవి ఎండల నుంచి విముక్తి పొందెందుకు పలు సూచనలు చేశారు.ఈ వేసవి ఎండలకు డిహైడ్రేజేషన్ వంటి వాటికి గురవుతారని అన్నారు.ముఖ్యంగా ఎవరికైనా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లేదా అకస్మాత్తుగా అస్వస్థత కలిగితే వెంటనే డాక్టర్‌ను సంప్రదించండన్నారు.గాలి సరిగా వచ్చేలా గదుల తలుపులు తెరిచి ఉంచండని, మొబైల్ వినియోగాన్ని తగ్గించండన్నారు.అధిక వేడి కారణంగా మొబైల్ పేలే ప్రమాదం ఉందన్నారు.పెరుగు, మజ్జిగ, నిమ్మ పండు రసం వంటి చల్లని పానీయాలను ఎక్కువగా తీసుకోండన్నారు.ఇతర జాగ్రత్తలు:తేళ్లు మరియు పాములు చల్లని ప్రదేశాల కోసం ఇళ్లలోకి రావచ్చని,కాబట్టి జాగ్రత్తగా ఉండండన్నారు.ఎక్కువగా నీరు మరియు ద్రవాలు తాగండని,గ్యాస్ సిలిండర్‌ను ఎండలో ఉంచవద్దని,విద్యుత్ మీటర్లపై అధిక లోడ్ వేయవద్దని,అవసరమైన గదుల్లో మాత్రమే ఎయిర్ కండిషనర్ ఉపయోగించండన్నారు.ప్రతి 2--3 గంటలకు కనీసం 30 నిమిషాలు విశ్రాంతి తీసుకోండి.బయట ఉష్ణోగ్రత 45--47ఠీజ ఉన్నప్పుడు, ఇంట్లో ఏసీని 24--25ఠీసి వద్ద ఉంచండన్నారు.ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నేరుగా సూర్యకాంతిని



తప్పించండన్నారు.వేసవి ఎండలు రోజు రోజుకు అధికమవుతున్నందున ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకొని ఎండల నుంచి విముక్తి పొందాలని డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ సాయినాథ్ రెడ్డి సూచించారు.

# మహిళా విద్యకు మార్గదర్శులు పూలే.




**గోపాలపేట సత్యవార్త ప్రతినిధి (ఏప్రిల్ 11)**

సామాజిక విప్లవానికి పునాదులు వేసిన ఉద్యమకారుడు,విద్యావేత్త,సంఘసంస్కర్త, మహిళా విద్యకు మార్గదర్శులు జ్యోతిరావు పూలేని గోపాలపేట సర్పంచ్ కర్రోళ్ల స్వప్న భాస్కర్ అన్నారు.శనివారం ఆయన జయంతి సందర్భంగా గోపాలపేట బస్టాండ్ లోని ఆయన నిలువెత్తు విగ్రహనికి భారీ పూలదండ వేసి నివాళులర్పించారు.ఈ సందర్బంగా ఆమే మాట్లాడుతూ దేశంలోనే మహిళలకు విద్య ద్వారా కుటుంబం,దేశంలో సంస్కరణలు వస్తాయని తన సతీమణికి విద్యా నేర్పి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దిన గొప్ప మేధావి పూలే అని ఆమేఅన్నారు.నేటి యువత మహాత్మజ్యోతి రావ్ పూలే ఆశయాల కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కేశవులు,బాలరాజు,శివన్న, కొంకి వెంకటేష్,బాల్ చెంద్రి, వెంకన్న, ఓంకర్, నాగరాజు, రమేష్, శ్రీనులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతి రావ్ పూలే 199 వ జయంతి వేడుకలు



**సత్య వార్త.మక్తల్.**

సంఘ సంస్కర్త భారతదేశ సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కే కుర్మయ్య, అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.పూలే చేసిన సామాజిక మార్పు కొనియాడారు.అణగారిన వర్గాలకు మరియు మహిళలకు సామాజిక న్యాయం, సమానత్వం అందించడానికి నెలకొల్పబడిన సత్యశోధకు సమాజ్ గూర్చి ప్రస్తావిస్తూ మాట్లాడి బాలికలకు విద్యను అభ్యసించడానికి 1873లో దీనిని స్థాపించారు అని ఆ స్పూర్తితోనే నేడు బాలికలు మహిళలు అనేక రంగాల్లో రాణించడం జరుగుతుందన్నారు. కృమహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సామాజిక తత్వవేత్త అని నాటి పీష్వాల బావజాలనికి వ్యతిరేకంగా సమాజంలో ఉన్న అనేక రుగ్మతలకు ఈకార్యక్రమంలోవిద్య ద్వారా మార్పు సాధ్యం అని సమాజంలో అమలు చేసిన గొప్ప దార్శనీకుడని పలువురు అన్నారు. ఈకార్యక్రమంలో దళిత వర్గాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిభా పూలే జయంతి వేడుకలు.



**సత్య వార్త నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11**

ఇ రోజు పట్టణ కేంద్రంలోని బాబాసాహెబ్ డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం దగ్గర, బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిభా పూలే 200వ జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. ఇ కార్యక్రమంలో బిఎస్పీ పార్టీ జోనల్ ఇంచార్జ్ పృథ్వీరాజ్, మాజీ జిల్లా ఇంచార్జ్ సి. కళ్యాణ్, జిల్లా అధ్యక్షులు బోనాసి రాంచందర్ అడ్వకేట్ లు మాట్లాడుతూ దేశంలో ఉన్న అసమానతలకు, వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన మహా నాయకులు పూలే గారన్నారు. స్త్రీల చదువుల కోసం ఎంతో కృషి చేసి మహిళలకు పాఠశాలలు, హాస్టల్స్ స్థాపించారని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాలు మరియు ఆధిపత్య వర్గాల్లో ఉన్న స్త్రీల చదువుల కోసం హంటర్ కమిషన్ కు నివేదిక ఇచ్చారనీ గుర్తు చేశారు. అంటరానితనం నిర్మూలన కోసం తన ఇంట్లోనే బావి తవ్వించి – పేదల దాహం తీర్చిన పుణ్య దంపతులు పూలే దంపతులు అన్నారు. ఇ దేశంలో బడుగులకు పూలే దంపతులు చేసిన సేవలకు భారతరత్న అవార్డు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మడుపు నాగేష్, సీనియర్ నాయకులు శ్రీను, శేఖర్, బాలరాజు, తెల్కపల్లి మండల అధ్యక్షులు బాలానాగులు, తాడుర్ మండల అధ్యక్షులు అంజి, బిఎస్ఎఫ్ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సైబారాబాద్ లో మరో టవర్

హైదరాబాద్, ఏప్రిల్ 11: సైబరాబాద్ నగరపాలక సంస్థ కోసం కైత్లాపూర్‌లో రూ.200 కోట్లతో కొత్తగా సమీకృత భవన సముదాయాన్ని నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. 5 ఎకరాల విస్తీర్ణంలో జీ+8 అంతస్తులతో సైబర్ టవర్స్ తరహాలో ఇది నిర్మాణం కానుంది. ఒకే భవనంలో మున్సిపల్, జలమండలి, రెవెన్యూ, విద్యుత్ శాఖల కార్యాలయాలు కొలువుదీరనున్నాయి. ప్రజలకు పరిపాలనను మరింత సులభతరం చేసేలా ఈ క్యూఆర్ రీజియన్ అభివృద్ధి ప్రణాళిక రూపుదిద్దుకుంది. హైదరాబాద్ నగరం అనగానే అందరికీ ఠక్కున గుర్తొచ్చేది మాదాపూర్‌లోని సైబర్ టవర్స్. ఐటీ విప్లవానికి చిహ్నంగా నిలిచిన ఆ కట్టడం తరహాలోనే.. ఇప్పుడు అత్యాధునిక హంగులతో మరో భారీ భవన సముదాయం నిర్మాణానికి రంగం సిద్ధమైంది. కొత్తగా ఏర్పాటైన సైబరాబాద్ నగరపాలక సంస్థ కోసం ఈ ఐకానిక్ భవనాన్ని నిర్మించబోతున్నారు. ఐటీ కారిడార్‌లో పాలనను మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం ఈ ప్రతిష్టాత్మక నిర్ణయం తీసుకుంది. ఈ నూతన పరిపాలన భవనం కోసం కైత్లాపూర్‌లోని ఐదెకరాల భూమిని అధికారులు ఎంపిక చేశారు. సుమారు రూ.200 కోట్ల అంచనా వ్యయంతో ఈ భవన నిర్మాణానికి ఇంజినీర్లు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు.ప్రస్తుతం సీఎంసీ కార్యాలయం హైటెక్స్‌లోని న్యాక్ భవనంలో కొనసాగుతుండగా.. కమిషనర్ సృజన ఆధ్వర్యంలో నూతన భవన ఆకృతుల రూపకల్పన వేగంగా జరుగుతోంది. ప్రభుత్వ ఆమోదం పొందిన వెంటనే పనులు ప్రారంభం కానున్నాయి. ప్రభుత్వం జీహెచ్ఎంసీని పునర్వ్యవస్థీకరించి జీహెచ్ఎంసీ, సీఎంసీ (సైబరాబాద్), ఎంఎంసీ (మల్కాజిగిరి)లుగా విభజించిన సంగతి తెలిసిందే. సీఎంసీ పరిధిలోకి మణికొండ, నార్సింగి, శేరిలింగంపల్లి నుంచి మేడ్చల్ వరకు 3 జోన్లు, 16 సర్కిళ్లు వచ్చాయి. ఈ భారీ భవనాన్ని 'జీ+8' అంతస్తులతో నిర్మించనున్నారు. కేవలం మున్సిపల్ కార్యాలయం మాత్రమే కాకుండా.. ప్రజలకు అన్ని సేవలు ఒకే చోట అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం.ఒకే గొడుగు కింద అన్ని విభాగాలు చేర్చనున్నారు. ఈ సమీకృత భవన సముదాయంలో సీఎంసీ ప్రధాన కార్యాలయంతో పాటు అత్యాధునిక కమాండ్ కంట్రోల్ సెంటర్, జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్యాలయం, విద్యుత్, రెవెన్యూ శాఖల విభాగాలు ఏర్పాటు చేయనున్నారు. ప్రజలు వివిధ పనుల కోసం వేర్వేరు కార్యాలయాలకు తిరిగే అవసరం లేకుండా.. ఒకే భవనంలో అన్ని ప్రభుత్వ సేవలు లభించేలా ప్రణాళికలు రూపొందించారు. ఐటీ నగరిలో ఈ కొత్త భవనం మరో ప్రధాన ఆకర్షణగా నిలవనుందని సైబరాబాద్ నగరపాలక సంస్థ అధికారులు చెబుతున్నారు. త్వరలోనే అందుకు సంబంధించిన పనులు ప్రారంభం అవుతాయని అంటున్నారు.

# హత్య కేసులో ఐదుగురు నిందితులు అరెస్టు

**వికారాబాద్ ఏప్రిల్ 11:** వికారాబాద్ జిల్లా దోమ మండలం బడేంపల్లిలో గురువారం సాయంత్రం జరిగిన కావలి లాలయ్య హత్య కేసులో పోలీసులు 5 మంది నిందితులను రిమాండుకు తరలించారు. అక్రమ సంబంధం కారణంగానే ఈ దారుణ హత్య జరిగినట్లు పరిగి డిఎస్పీ శ్రీనివాసులు అధికారికంగా ధ్రువీకరించారు. ఈ కేసులో అదే గ్రామానికి చెందిన నీరటి భాస్కర్, అంజిలయ్య, శ్రీనివాస్, నరేష్ మరియు పద్మమ్మలను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా ...మృతుడు కావలి లాలయ్యకు గ్రామానికి చెందిన సుజాత అనే మహిళతో అక్రమ సంబంధం ఉందని... దీనిపై సదరు మహిళా కుటుంబ సభ్యులు పలుమార్లు హెచ్చరించినప్పటికీ లాలయ్య వినకపోవడంతో కక్ష పెంచుకున్నారని డీఎస్పీ తెలిపారు. గురువారం మధ్యాహ్నం లాలయ్య మహిళతో కలిసి బడేంపల్లి శివారులోని దండెమ్ చెరువు కాలువ వద్ద ఉండగా చూసిన నిందితులు... ఒక్కసారిగా వారిపై విరుచుకుపడి కర్రలు, రాళ్లతో లాలయ్యను విచక్షణా రహితంగా కొట్టి చంపేశారని స్పష్టం చేశారు. అంతటితో ఆగకుండా మృతదేహాన్ని పెట్రోల్ పోసి తగలబెట్టేందుకు ప్రయత్నించగా.. లాలయ్య కుమారులు అక్కడికి చేరుకోవడంతో నిందితులు పరారయ్యారు. డయల్ 100 కాల్ ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు.. ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు.ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి నుంచి హత్యకు వాడిన మూడు కట్టెలను స్వాధీనం చేసుకున్నామని..నిందితులను రిమాండ్కు తరలించామన్నారు.ఘటనకు కారణమైన అసలు సూత్రధారి సుజాత సంఘటన జరిగినప్పటికీ నుండి ఇప్పటివరకు కనిపించడం లేదు. సుజాత ఆచూకీ కోసం వెదుకుతున్నామని డీఎస్పీ తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 11 :** విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పాలు అందించాలని నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే 1 నుంచి 12వ తరగతి విద్యార్థులు పాలు అందిస్తారు.పంపిణీ కోసం రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి(విజయ డెయిరీ)కి మె?దటి విడతగా.. రూ.120 కోట్ల ఆర్డర్ ఇచ్చింది ప్రభుత్వం. వచ్చే విద్యా సంవత్సరం జూన్‌లో పాఠశాలలు తెరిచేనాటి నుంచి పాలు సరఫరా చేయాలని చెప్పింది. వచ్చే ఏడాది నుంచి రాష్ట్రంలోని ప్రభుత్వం పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పాలు అందనున్నాయి. విద్యార్థులకు పాలు పంపిణీ చేయాలని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆ బాధ్యతలు విజయ డెయిరీకి అప్పగించాలని ఆదేశాలు ఇచ్చారు.ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకు చదువుతున్న విద్యార్థులకు ఉదయంపూట బ్రేక్ ఫాస్ట్‌తోపాటుగా పాలను అందజేయనున్నారు. విద్యార్థుల్లో రక్తహీనతను తగ్గించడం, వారికి పౌష్టికాహార లోపాన్ని నివారించాలని ప్రభుత్వం అనుకుంటోంది. అందులో భాగంగా ఈ పథకాన్ని తీసుకొస్తుంది. జూన్ నెలలో విద్యాసంస్థలు పున:ప్రారంభం అయ్యే సమయానికి ఈ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురావాలని విద్యాశాఖ అనుకుంటోంది. రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థులకు ఈ పథకం లబ్ధి చేకూరుస్తుంది.ఈ పథకం అమలులో భాగంగా పాల సరఫరా బాధ్యతను ప్రభుత్వ రంగ సంస్థ అయిన విజయ డెయిరీకి అప్పగించారు. ఇందుకు రూ.120 కోట్ల విలువైన భారీ ఆర్డర్‌ను ప్రభుత్వం కేటాయించింది. పాలు త్వరగా పాడవకుండా ఉ



ండేందుకు, పంపిణీ సులభతరం చేయడానికి 150-200 ఎంఎల్ టెట్రా ప్యాకెట్లను సిద్ధం చేయనున్నారు.జూన్ వరకు ఈ ప్యాకెట్లను స్కూళ్లకు చేర్చడానికి డెయిరీ అధికారులు కసరత్తు చేస్తున్నారు. దీనితో విద్యార్థులకు నాణ్యమైన పాలు అందుతాయనే నమ్మకం వ్యక్తం అవుతోంది.విద్యార్థులకు అందించే ఆహారంలో వైవిధ్యాన్ని, పోషక విలువలను సమపాళ్లలో అందించడానికి ప్రభుత్వం ప్రత్యేక మెనూను రూపొందించింది. ఇందులో భాగంగా.. వారానికి మూడు రోజులు పాలను, మిగిలిన మూడు రోజులపాటు రాగి జావను పంపిణీ చేస్తారు. రాగి జావలో కాల్షియం, ఐరన్ అధికంగా ఉండటం వలన విద్యార్థులకు ఇది ఎక్కువగా ఉపయోగపడుతుంది. మధ్యాహ్నం భోజనం, ఉదయం పూట పౌష్టికాహారంతో విద్యార్థుల ఎదుగుదల బాగుంటుందని ప్రభుత్వం భావిస్తోంది. అంతేకాదు పాఠశాలల్లో హాజరుశాతం పెరగుతుందని అధికారులు చెబుతున్నారు.

# టూరిస్ట్ స్పాట్ గా కర్రెగుట్ట



**వరంగల్, ఏప్రిల్ 11 :** ములుగు జిల్లాలోని కర్రెగుట్టలు అంటే.. మావోయిస్టులకు కేరాఫ్ అడ్రస్‌గా ఉండేది. కీలక నేతలు ఇక్కడ తలదాచుకునేవారు. కానీ ఇప్పుడు ఈ ప్రాంతం బలగాల చేతుల్లోకి వచ్చేసింది. ప్రభుత్వం కూడా దీనిని ఎకో టూరిజం హబ్‌గా మార్చాలని భావిస్తోంది. మావోయిస్టు రహిత ప్రాంతంగా మారిందని డీజీపీ శివధర్ రెడ్డి ప్రకటించారు. మావోయిస్టుల ఉనికి తెలంగాణలో లేదన్నారు.అపారమైన అటవీ సంపదతో, సుందరమైన సహజ సౌందర్యానికి ప్రసిద్ధి చెందిన కర్రెగుట్టల ప్రాంతాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా మార్చేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. పర్యటించే పర్యాటకులకు పూర్తి భద్రత కల్పించే లక్ష్యంతో పామునూరు ప్రత్యేక పోలీస్ అవుట్‌పోస్ట్ నిర్మాణానికి శంకుస్థాపన కూడా జరిగింది.పామునూరు ఆపరేటింగ్ బేస్ సమీపంలో ఇంటర్ ఏజెన్సీ కో-ఆర్డినేషన్ సెంటర్, పోలీస్ ఔట్ పోస్ట్ నిర్మాణానికి పోలీసు అధికారులతో కలిసి డీజీపీ శంకుస్థాపన చేశారు. మురుమూరు నుంచి పామునూరుకు, అక్కడి నుంచి తడపల అనే ప్రాంతానికి 13 కిలోమీటర్ల రహదారి నిర్మాణం కూడా జరుగుతోంది.కర్రెగుట్టల ప్రాంతంలో మావోయిస్టుల ప్రభావం ఇప్పుడు లేదని డీజీపీ పేర్కొన్నారు. ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడూ ఆదివాసీ సమాజానికి అండగా నిలుస్తూ, వారి సామాజిక, ఆర్థిక ఉన్నతికి కృషి చేస్తాయని తెలిపారు.కర్రెగుట్టలు ప్రాంతం వంటి కొండ ప్రాంతాలలో వ్యూహాత్మక స్థావరాన్ని ఏర్పాటు చేసుకోవడానికి, అలాగే ఆ ప్రాంతం మావోయిస్టు కార్యకలాపాల రహితంగా ఉండేలా చూసుకోవడానికి రాష్ట్ర పోలీసు, సీఆర్పీఎఫ్ బలగాల మధ్య నిరంతర సమన్వయం అత్యవసరం అని డీజీపీ శివధర్ రెడ్డి నొక్కి చెప్పారు.అంతేకాదు పామునూరు గుట్టల మీద నివసిస్తున్న ఏడు ఆదివాసీ కుటుంబాలకు బియ్యం, నిత్యావసర వస్తువులతోపాటుగా రవాణా కోసం ఆటోలను, బైకులను కూడా పోలీస్ శాఖ పంపిణీ చేసింది. ఇక వారికి పట్టణాలకు, గ్రామానికి మధ్య కనెక్టివిటీ పెరుగుతుంది.ఇక మె?త్తానికి తెలంగాణలో నక్సలిజం లేదని డీజీపీ శివధర్ రెడ్డి ప్రకటించారు. కర్రెగుట్టలు ప్రాంతాన్ని టూరిజం కేంద్రంగా మార్చేందుకు ప్రభుత్వం కూడా ఆలోచనలు చేస్తోంది. ఏదైనా ఏజెన్సీకి టూరిజం స్పాట్‌గా అభివృద్ధి చేయాలని బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది. నైట్ స్టేలు, హోటళ్లులాంటివి కూడా రావొచ్చు. ఆంధ్రప్రదేశ్‌లోని మారేడుమిల్లి తరహాలో టూరిజం స్పాట్‌గా చేయాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# కన్నింగ్ పాక్ మధ్యవర్తిత్వం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11 :** ఇరాన్?అమెరికా మధ్య రెండు వారాల సీజ్‌ఫైర్ కుదిరింది. దీనిని శాశ్వత శాంతిగా మార్చేందుకు పాకిస్తాన్ యత్నిస్తోంది. ఇందుకు రెండు దేశాల ప్రతినిధులతో ముఖాముఖి చర్చలు జరిపేందుకు ఇస్లామాబాద్‌లో వేదిక ఏర్పాటు చేసింది రెండు వారాల కాల్పుల విరమణ తర్వాత శాశ్వత శాంతి ఒప్పందం కుదుర్చుకునే లక్ష్యంతో జరుగుతున్న ఈ చర్చల్లో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అలీ బాగేరి కొనీ పాల్గొంటున్నారు. నిలకడ లేని అమెరికా విధానాలు, టెంపరమెంట్‌తో ఊగిపోయే ఇరాన్ మధ్య పాకిస్తాన్ చేస్తున్న మధ్యవర్తిత్వం ఫలితాన్నిస్తుందా లేక మధ్యలోనే ఆగిపోతుందా అనేది ఉత్కంఠగా మారిందిపశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలకు తెరదించేందుకు పాకిస్తాన్?ప్రధాని షెహబాజ్ షరీఫ్ చేసిన ప్రతిపాదనకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సానుకూలంగా స్పందించారు. ఇరాన్?అమెరికా మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణాన్ని చల్లార్చేందుకు పాకిస్థాన్ మధ్యవర్తిగా అవతరించడం ఇదే తొలిసారి. తొలుత చర్చల వార్తలను కొట్టిపారేసిన ఇరాన్, ఇప్పుడు కొన్ని స్నేహపూర్వక దేశాల ద్వారా అమెరికా నుంచి ప్రతిపాదనలు వచ్చినట్లు అంగీకరించింది. ఈ చర్చల్లో రెండు ప్రధాన అంశాలు కీలకంగా మారనున్నాయి. హార్ముజ్ జలసంధిపై నియంత్రణ మరియు ఇరాన్ అణు కార్యక్రమంపై ఇరు పక్షాలు తమ పట్టుదలను కొనసాగిస్తాయని అంచనా.పశ్చిమాసియా సంక్షోభానికి సెంటర్ ఆఫ్ పాయింట్ అయిన హార్ముజ్ జలసంధిపై ఆధిపత్యం కోసం ఇరు దేశాలు పోటీ పడుతున్నాయి. సీజ్‌ఫైర్ ఒప్పందం కోసం ఇరాన్ తన 10 షరతులలో హార్ముజ్ గుండా నౌకాయనం కూడా ఉంది. నౌకల రాకపోకలపై హామీతో కూడిన నియంత్రణ కల్పించాలని, చమురు, ఇంధన సరఫరా కోసం సురక్షితమైన నియమావళిపై నిర్ణయం తీసుకోవాలని ఇరాన్ డిమాండ్ చేసింది. హార్ముజ్‌పై తన నియంత్రణను కొనసాగించాలని పట్టుబడుతోంది.చర్చల్లో అమెరికా ఇరాన్ ముందు తన డిమాండ్లను ఉంచనుంది. వాటిలో అణు, బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమాలను పూర్తిగా నిలిపివేయడం ఉండనుంది. గతంలో టెహ్రాన్ ఈ రెండింటినీ తిరస్కరించడం, చివరికి యుద్ధానికి దారితీసింది. ఇరాన్ అణు సంస్థ అధిపతి ఇటీవల మాట్లాడుతూ, 'యురేనియం సమృద్ధి హక్కును రక్షించుకోవడం అవసరం' అని ఘాటుగా హెచ్చరించారు. చర్చలు విఫలమైతే దీర్ఘకాలిక యుద్ధానికి



సిద్ధమంటూ ఇరాన్ తేల్చి చెప్పింది.పాకిస్థాన్ మధ్యవర్తిత్వం విజయవంతమవుతుందా అనే దానిపై అంతర్జాతీయ వర్గాల్లో మిశ్రమ స్పందనలు వ్యక్తమవుతున్నాయి. అమెరికాకు నమ్మకమైన భాగస్వామిగా పాకిస్తాన్ ఉంది. ఇరాన్‌తో పాకిస్తాన్ సత్సంబంధాలు కలిగి ఉంది. శాంతి చర్చలు సఫలమైతే ప్రాంతీయ శక్తిగా పాకిస్తాన్‌కు గుర్తింపు ఉంటుంది.అయితే పాకిస్తాన్ నిలకడ లేని విదేశాంగ విధానాలు, గతంలో పాక్?ఆఫ్ఘాన్ శాంతి చర్చలు విఫలం కావడం, ఇజ్రాయెల్?పాక్ మధ్య తాజా దౌత్య వివాద, అమెరికా, ఇరాన్ మధ్య నమ్మకం లేకపోవడం చర్చలకు విఘాతంగా మారింది.. పాక్ మధ్యవర్తిత్వంతో కుదిరిన ఈ చారిత్రాత్మక పరిణామం చమురు ధరల తగ్గింపుకు, ప్రపంచ ఆర్థిక స్థిరత్వానికి దోహదం చేస్తుంది. శాశ్వత కాల్పుల విరమణ, హార్ముజ్ జలసంధిలో స్వేచ్ఛాయుత నౌకాయనం, ఇరాన్ అణు కార్యక్రమంపై పరిమితులు, ఆర్థిక ఆంక్షల సడలింపు, ప్రాంతీయ భద్రతా హామీలు, ఉగ్రవాద వ్యతిరేక సహకారం, చమురు సరఫరా హామీలు, దౌత్య సంబంధాల పునరుద్ధరణ, మానవతా సహాయం, భవిష్యత్ సంఘర్షణల నివారణ అంశాలు కీలకంగా మారాయి.చర్చలు ప్రారంభమయ్యే ముందే ఇరాన్ ఘాటు హెచ్చరికలు చేసింది. చర్చలు విఫలమైతే దీర్ఘకాలిక యుద్ధానికి సిద్ధమంటూ ఇరాన్ తేల్చి చెప్పింది. హార్ముజ్‌ను తెరవకపోతే మళ్లీ దాడులు చేస్తామంటూ అమెరికా హెచ్చరించింది. ఈ నేపథ్యంలో చర్చలు విజయవంతమయ్యే అవకాశాలు సన్నగిల్లుతున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పాకిస్థాన్ మధ్యవర్తిత్వం విజయవంతమైతే పశ్చిమాసియాలో శాశ్వత శాంతి నెలకొనే అవకాశం ఉంది. అయితే, ఇరు పక్షాల పట్టుదల, నమ్మకరాహిత్యం, ప్రాంతీయ శక్తుల జోక్యం ఈ చర్చల విజయాన్ని ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయి.

# ఖమేనీ కోసం సీఐఏ పక్కాప్లాన్

**బాగ్దాద్, ఏప్రిల్ 11 :** ధ్రాన్ నగరం? ఉదయం 8గంటలకు ఆ రోజు కూడా రోజూ లాగానే నడుస్తోంది. కానీ ఓ గంటసేపట్లోనే ఊహకందని విధ్వంసం వాళ్ల కళ్లకు కనిపించింది. ఇజ్రాయెల్‌లోని 1200 మైళ్ల దూరం నుంచి వచ్చిన సూపర్ జెట్లు.. ఆ దేశ సుప్రీం లీడర్ ఖమైనీ భూగర్భ గృహాన్ని కూలచేశాయి. ఆయన్ను ఖతం చేశాయి. మిలటరీ దాడుల చరిత్రలోనే అత్యంత పకడ్బందీగా.. సంక్లిష్టంగా జరిగిన ఈ ఆపరేషన్ డికాపిటేషన్ చేశారు.. డికాపిటేషన్ అంటే శిరచ్ఛేధం. ఇక్కడ చెప్పుకోవాలంటే ఇరాన్‌ను తల లేని మొండెం చేయడమే. ఇరాన్ ఐడెంటిటీ ఆ దేశ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమైనీ.. ఆయన్ను పడగొడితే ఇరాన్‌ను పడగొట్టినట్లే. యుద్ధమంటే వారాలు, నెలల తరబడీ సాగనవసరం లేదని నిరూపించిన ఆపరేషన్ ఇది. ఇరానీయన్ సుప్రీం లీడర్ ఖమైనీ బంకర్‌ను బద్ధలకొట్టం వెనుక.. సీఐఏ , మొసాద్ ఏళ్ల తరబడీ సాగించిన ఇంటెలెజెన్స్ ఆపరేషన్ ఉంది. ఇరాన్‌లో కమ్యునికేషన్ వ్యవస్థలను బద్ధలు కొట్టి.. అక్కడి సీసీ కేమెరాలను హ్యాక్ చేసి, తమ మనుషులను ఖమేనీ కోర్ టీమ్‌లోకి పంపించి.. శాటిలైట్ చానళ్లతో ఆనవాళ్లు రాబట్టి.. ఎయిర్ డిఫెన్స్‌ను ఏమార్చి.. 200 ఫైటర్‌జెట్లను పంపించి.. ఇలా చాలా చాలా చేసి.. ఏక్‌దమ్ ఒకేసారి నేలమట్టం చేశారు.అయతుల్లా అలీ ఖమేనీని కొన్నేళ్లుగా వెంటాడుతున్నాయి ఇజ్రాయెల్ గూఢచారులు ఇరాన్ రాజధాని టెహ్రాన్‌ను తమ అరచేతిలోకి తెచ్చుకున్నారు. "మాకు టెహ్రాన్ నగరం మా జెరూసలేం అంత బాగా తెలుసు" అని ఒక ఇజ్రాయెల్ గూఢచారి అధికారి వ్యాఖ్యానించడం వెనుక ఉన్న అసలు రహస్యం.. టెహ్రాన్ వీధుల్లోని ట్రాఫిక్ కెమెరాలు . అవును, టెహ్రాన్ నగరంలోని దాదాపు ప్రతి ట్రాఫిక్ కెమెరాను ఇజ్రాయెల్ ఏళ్ల క్రితమే హ్యాక్ చేసింది. ఆ కెమెరాల ద్వారా వచ్చే ప్రతి దృశ్యం ఎన్‌క్రిప్ట్ చేసి మరీ నేరుగా టెల్ అవీవ్‌లోని సర్వర్లకు చేరేది. ఖమేనీ కార్యాలయం ఉన్న పాశ్చర్ స్ట్రీట్ కెమెరాను కూడా ఇజ్రాయెల్ తన ఆధీనంలోకి తీసుకోగలిగిందంటే వాళ్లు ఏ రేంజ్ లో టెహ్రాన్‌లోకి చొచ్చుకుపోయారో అర్థం చేసుకోవచ్చు. ఆ ఒక్క కెమెరా ద్వారా ఖమేనీ కదలికలను పసిగట్టేవారు. బాడీగార్డులు తమ వ్యక్తిగత కార్లను ఎక్కడ పార్క్ చేస్తారు, వారు ఏ సమయంలో విధులకు వస్తారు, వారి దినచర్య ఏమిటి అనేవన్నీ ఇజ్రాయెల్ విశ్లేషకులు కూర్చొని గమనించేవారు. ఇజ్రాయెల్ ఇంటిలెజెన్స్ ఓ సీక్రెట్ అల్గారిథమ్ ను కూడా రూపొందించింది. దీని ఆధారంగా ఖమేనీ భద్రతా సిబ్బంది అడ్రెస్‌లు వారి ఫోన్ నెంబర్లు, ప్రయాణించే మార్గాలతో డేటాబేస్ సిద్ధం అయింది. కొన్ని కోట్ల డేటా పాయింట్లు విశ్లేషించి ఖమేనీ ఎప్పుడు, ఎక్కడ, ఎవరితో సమావేశం కాబోతున్నారో గంటల ముందే పసిగట్టే స్థాయికి మొసాద్ చేరుకుంది. ఇంకోవైపు సీఐఏ తన మనుషులను ఖమేనీ కోర్ గ్రూపులో చేర్చింది. ఆ రోజు.. ఉదయం ఖమేనీ తన మిలటరీ వ్యూహకర్తలు, నేషనల్ సెక్యూరిటీ అడ్వైజర్, రాజకీయ ప్రముఖులతో పాశ్చర్ స్ట్రీట్‌లోని తన నివాసంలో సమావేశం అవుతున్నట్లు ఆ లీడ్ కూడా కన్ఫామ్ చేశారు. మొసాద్ వెంటనే ఖమేనీ ఉన్న పాశ్చర్ స్ట్రీట్ సమీపంలోని 12 మొబైల్ టవర్లనుహ్యాక్ చేసి జామ్ చేసింది. ఎవరైనా ఖమేనీ భద్రతా సిబ్బందికి ఫోన్ చేస్తే అది నిరంతరం బిజీ అని వచ్చేలా చేశారు. దీనివల్ల దాడి జరగబోతోందని ఎవరైనా హెచ్చరించాలనుకున్నా ఆసమాచారం లోపలికి వెళ్లకుండా కట్టడి చేశారు. శనివారం ఉదయం ఖమేనీ తన కార్యాలయంలో సమావేశానికి వస్తున్నట్లు ట్రాఫిక్ కెమెరాలు, సిగ్నల్ ఇంటెలిజెన్స్ ద్వారా నిర్ధారించుకున్న ఇజ్రాయెల్.. ఆపరేషన్ మొదలు పెట్టింది. దీనికి ముడంచెల వ్యూహాన్ని చేపట్టారు. ముందుగా వాళ్ల రాడార్‌లోకి డికాయ్ ఆపరేషన్ చేసి.. వాటిని కన్ఫ్యూజ్ చేశారు. పక్కనే ఉన్న సముద్రంలో నుంచి టామ్‌హాక్ క్షిపణులు వెళ్లి.. ఎయిర్‌డిఫెన్స్ ను నాశనం చేశాయి. అంతే కాదు. రాబోయే ఎయిర్ క్రాఫ్టలకు ఎయిర్ ఫీల్డ్‌ను క్లియర్ చేసి పెట్టాయి. ఆ తర్వాత ఈ-35, ఈ-22లు , ః2 స్పిరిట్ బాంబర్లు విధ్వంసం చేశాయి. దీనిపై డీటెయిల్డ్ గా ఈ కథనంలో చూడండి. ఇక ఆరోజన టామ్ హాక్‌లు ఎయిర్‌ఫీల్డ్‌ను క్లియర్ చేశాక.. 200 సూపర్‌జెట్లు టెహ్రాన్ మీదకు దూసుకెళ్లాయి. టామ్‌హాక్‌లు మిగిల్చిన పని పూర్తి చేయడం తో పాటు.. మిగిలిన లక్ష్యాలను కూల్చేశాయి. ఈ 200 సూపర్‌జెట్లు మధ్యలో ఓ స్పెషన్ స్క్వాడ్రన్ ఉంది. దాని లక్ష్యం మాత్రం అలీ ఖమైనీ అధికారిక నివాసం బైత్ రెహ్బరీ సముదాయం. ఇది బంకర్ బస్టర్ మ్యూనిషన్లతో రెడీ గా ఉంది. ఈ బంకర్ బస్టర్లు భూమిపైనే కాదు.. భూమిలోపల ఉన్న కాంక్రీట్ బిల్డింగులను కూడా చేధించి లోపలకు వెళ్లాక పేలతాయి. బైత్ రహ్బరీ సాధారణ నివాసం కాదు. ఇది బహుళ స్థాయిల భూగర్భ నిర్మాణం. డికాపిటేషన్ స్ట్రైక్‌లో ప్రధానసూత్రం ? "నాయకత్వం ఒకే చోట ఉన్నప్పుడు దాడి చేయాలి." ఏకంగా 30 మ్యూనిషన్లను ఆ ఇంటిపై వేశారని అంచనా.. ఆ దెబ్బతో ఆ చుట్టుపక్కల చిన్నపాటి భూకంపమే వచ్చింది. ఇరాన్ సుప్రీం లీడర్.. ఆ దేశంలోని ముఖ్యమైన మిలటరీ, రాజకీయ నాయకత్వం భూమి పొరల్లో కలిసిపోయారు. అతను ఆ సమయంలో లెవల్-2 బంకర్‌లో కాకుండా కాస్త పైన ఉన్న బంకర్‌లో ఉండటం కూడా ఇజ్రాయెల్. యుఎస్‌కు కలిసొచ్చింది. కానీ ఒక విషయం మాత్రం స్పష్టం: ఇప్పటి యుద్ధం కేవలం బాంబుల గురించి కాదు.

# కేంద్రం కీలక నిర్ణయం




ఢిల్లీ: దేశవ్యాప్తంగా చేపట్టనున్న జనగణన-2027 ప్రక్రియలో కేంద్ర ప్రభుత్వం ఓ కీలక, విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది. చాలాకాలంగా కలిసి జీవిస్తున్న (సహజీవనం) జంటలు తమ బంధాన్ని స్థిరమైనదిగా భావిస్తే, వారిని 'కుటుంబం'గా గుర్తించనుంది. ఈ మేరకు రాబోయే జనగణన నిబంధనల్లో స్పష్టతనిచ్చింది. జనగణనలో భాగంగా తొలిదశ అయిన 'ఇళ్ల జాబితా నమోదు', 'గృహ గణన' ప్రక్రియ 2026 ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు జరగనుంది. ఈ దశలో అధికారులు ప్రజలను 33 ప్రశ్నలు అడిగి వివరాలు సేకరిస్తారు. ఇందులో భాగంగా, వివాహిత జంటల సంఖ్యను నమోదు చేసేటప్పుడు సహజీవన జంటలను కూడా పరిగణనలోకి తీసుకుంటారు. ఈ మొదటి దశలో ఇంటి యజమాని వివరాలు, ఇంటి నిర్మాణానికి వాడిన సామగ్రి, తాగునీటి సౌకర్యం, విద్యుత్, వంటగ్యాస్ కనెక్షన్ వంటి వివరాలు సేకరిస్తారు. వీటితో పాటు ఇంట్లో ఇంటర్నెట్, స్మార్ట్‌ఫోన్, ల్యాప్‌టాప్, వాహనాల వినియోగం, కుటుంబం ప్రధానంగా ఏ ఆహార ధాన్యాలు తింటుంది వంటి అంశాలపై కూడా ప్రశ్నలు ఉంటాయి.

ఈసారి జనగణన ప్రక్రియను డిజిటల్ పద్ధతిలోనూ నిర్వహిస్తున్నారు. ప్రజలు తమ వివరాలను స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునేందుకు 'సెల్ఫ్-ఎన్యూమరేషన్' పోర్టల్‌ను అందుబాటులోకి తేనున్నారు. తొలి దశ పూర్తయ్యాక, 2027 ఫిబ్రవరిలో రెండో దశ అయిన 'జనాభా గణన' చేపడతారు. కులాల వారీగా గణన అంశంపై రెండో దశకు ముందే ప్రభుత్వం స్పష్టత ఇచ్చే అవకాశం ఉంది.

# జంట నీరు సురక్షితమేనా?



హైదరాబాద్:జలమండలి ఉన్నతాధికారుల నిర్లక్ష్యం, నిర్వాహణలోపం కారణంగా జంట జలాశయాలైన హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ నీరు కలుషితం అవుతోందంటూ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో మహానగరానికి సరఫరా అయ్యే తాగునీరు సురక్షితమైనదేనా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గతనెల ఓ ట్యాంకర్‌తో సెప్టిక్ వ్యర్థాలను గండిపేట జలాశయంలో పారయబోయడం కలకలం రేపింది. ఈసంఘటనతో నగర ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. మనం నిత్యం తాగే నీళ్లలో సెప్టిక్ వ్యర్థాలు కలుస్తున్నాయా? అని ఆందోళనకు గురయ్యారు. పటిష్టమైన వ్యవస్థను కలిగి ఉండి, గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు జలమండలి శివారు జిల్లాల్లో కూడా విస్తరించి ఉంది. ఇంతపెద్ద నెట్‌వర్క్ ఉన్నప్పటికీ జంట జలాశయాల్లోకి వ్యర్థాల డంపింగ్‌పై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. నిత్యం జలమండలితో పాటు విజిలెన్స్ అధికారుల నిఘా ఉన్నప్పటికీ ప్రైవేట్ వ్యక్తులు యథేచ్ఛగా సెప్టిక్ వ్యర్థాలను జలాశయాల్లో పారబోస్తున్నారంటే నిఘా వ్యవస్థ నిర్లక్ష్యం స్పష్టమవుతోంది. అదేవిధంగా గండిపేట నుంచి ఆసిఫ్‌నగర్ దాకా 14 కిలోమీటర్లున్న కాండ్యూట్ నీరు కూడా అక్కడక్కడా కలుషితమవుతున్నది. కాండ్యూట్‌లో కొనిచోట్ల పైకప్పులుగా ఉంచిన రాళ్ల మధ్య గ్యాప్‌లు ఏర్పడి దానిపైన చెత్త పారబోస్తుండటంతో నీరు కలుషితమవుతున్నది. పర్యవేక్షణ వైఫల్యమే కారణమా?: జంట జలాశయాల్లో సెప్టిక్ వ్యర్థాలతో పాటు ఇతర వ్యర్థాల పారబోసిన ఘటనలు మునుపెన్నడూ వెలుగులోకి రాలేదు. ఇటీవల జరిగిన ఘటనతో జలమండలి అధికారులు, సిబ్బంది పనితీరుపై సందేహాలు కలుగుతున్నాయి. ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాశయాల పరిరక్షణకు ఇద్దరు జలమండలి సిబ్బంది, ఒక ంగార్డు చొప్పున పెట్రోలింగ్ నిర్వహిస్తారు. వీరు ఉదయం 10 గంటలకు విధుల్లోకి వచ్చి సాయంత్రం దాకా పెట్రోలింగ్ నిర్వహిస్తారని అధికారులు చెప్తున్నారు. సెప్టిక్ ట్యాంకర్ ఓనర్లు ఇదే అదనుగా తెల్లవారుజాము(ఉదయం 5గంటల) నుంచి ట్యాంకర్ల ద్వారా సెప్టిక్ వ్యర్థాలను జలాశయాల్లోకి వదులుతున్నట్లు సమాచారం.

# బెంగాల్‌లో కొత్త ట్రెండ్..

## ప్రత్యేక వివాహ చట్టం వైపు ముస్లిం జంటలు!

**- పశ్చిమ బెంగాల్‌లో ప్రత్యేక వివాహ చట్టం కింద ముస్లిం జంటల పెళ్లిళ్లు**
**- ఓటర్ల జాబితా సవరణపై ఆందోళనే ఇందుకు ప్రధాన కారణం**
**- బంగ్లాదేశ్, బిహార్ సరిహద్దు జిల్లాల్లో కనిపిస్తున్న ధోరణి**
**- గత ఏడాదిలో 1,130 దరఖాస్తులు, ఇటీవలి నాలుగు నెలల్లోనే 609**
**- సంప్రదాయ ఖాజీ సర్టిఫికెట్ కంటే ఎస్ఎంఏ సర్టిఫికెట్‌కే ఎక్కువ గుర్తింపు**



కలకత్త: పశ్చిమ బెంగాల్‌లో ఒక కొత్త, అనూహ్య పరిణామం చోటుచేసుకుంటోంది. రాష్ట్రంలోని ముస్లిం జంటలు, ప్రత్యేకించి బంగ్లాదేశ్, బీహార్ సరిహద్దు జిల్లాల్లో, తమ వివాహాలను 'ప్రత్యేక వివాహ చట్టం-1954' (ఎస్ఎంఏ) కింద నమోదు చేసుకునేందుకు పెద్ద సంఖ్యలో ముందుకొస్తున్నారు. సాధారణంగా మతాంతర వివాహాలు చేసుకునేవారులేదా సివిల్ పద్ధతిలో పెళ్లి చేసుకోవాలనుకునేవారు ఈ చట్టాన్ని ఆశ్రయిస్తారు. అయితే, రాష్ట్రంలో త్వరలో జరగనున్న ఓటర్ల జాబితా ప్రత్యేక పరిశీలనపై ప్రజల్లో పెరుగుతున్న ఆందోళనలే ఈ మార్పుకు కారణమని ప్రభుత్వ అధికారులు భావిస్తున్నారు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, నవంబర్ 2024 నుంచి అక్టోబర్ 2025 మధ్య కాలంలో 1,130 ముస్లిం జంటలు ప్రత్యేక వివాహ చట్టంలోని సెక్షన్ 16 కింద తమ పెళ్లిళ్ల నమోదుకు దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో సగానికి పైగా, అంటే 609 దరఖాస్తులు, కేవలం రావడం గమనార్హం. పొరుగున ఉన్న బిహార్‌లో కూడా ఇదే సమయంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ జరగడం, ఇప్పుడు బెంగాల్‌లో ఈ ప్రక్రియ ప్రారంభం కానుండటంతో ఈ ధోరణి పెరిగింది. ఈ రిజిస్ట్రేషన్లు ఎక్కువగా సరిహద్దు జిల్లాలైన ఉత్తర దినాజ్‌పూర్ (199), మాల్డా (197),ముర్షిదాబాద్ (185), కూచ్‌బెహార్ (97)లలోనే నమోదయ్యాయి. దీనికి విరుద్ధంగా, కోల్‌కతా వంటి పట్టణ ప్రాంతాల్లో కేవలం 24 దరఖాస్తులు రాగా, ఝర్‌గ్రామ్ (1), కాలింపాంగ్ (2) వంటి ప్రాంతాల్లో నామమాత్రంగా ఉన్నాయి. సాధారణంగా బెంగాల్‌లో ముస్లిం వివాహాలు 'బెంగాల్ మహమ్మదీయ వివాహాలు, విడాకుల రిజిస్ట్రేషన్ చట్టం-1876' ప్రకారం ప్రభుత్వంతో నియమితులైన ఖాజీల ద్వారా జరుగుతాయి. ఈ సర్టిఫికెట్లు చట్టబద్ధమైనవే అయినప్పటికీ, వాటి ఫార్మాట్లలో తేడాలు, చిరునామా ధ్రువీకరణలో స్పష్టత లేకపోవడం వంటి సమస్యలున్నాయి.

దీంతో పలు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు వీటిని బలమైన గుర్తింపు రుజువుగా అంగీకరించడానికి వెనుకాడుతున్నట్లు తెలుస్తోంది. దీనికి భిన్నంగా, ప్రత్యేక వివాహ చట్టం కింద జారీ చేసే సర్టిఫికెట్ దేశవ్యాప్తంగా ఒకే ఫార్మాట్‌లో ఉండి, సర్వత్ర గుర్తింపు పొందింది. దీనిని మరింత అధికారికమైన, నమ్మకమైన పత్రంగా పరిగణిస్తారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణలో భాగంగా, అధికారులు 2002 నాటి జాబితాతో ప్రస్తుత వివరాలను సరిచూస్తున్నారు. వివరాలు సరిపోలకపోతే, అదనపు గుర్తింపు, నివాస ధ్రువీకరణ పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో, బీహార్‌లో జరిగిన ప్రక్రియ బెంగాల్ సరిహద్దు ప్రజల్లో ఆందోళనను పెంచిందని, అందుకే తమ రాష్ట్రంలో పరిశీలన ప్రారంభం కాకముందే, ముందుజాగ్రత్త చర్యగా బలమైన, ప్రామాణికమైన వివాహ ధ్రువపత్రాన్ని పొందేందుకు వారు ప్రయత్నిస్తున్నారని అధికారులు విశ్లేషిస్తున్నారు.

# యనమల రిటైర్మెంటేనా..!



కాకినాడ : తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీలో అత్యంత కీలకమైన నేతగా, మేధావిగా, వ్యూహకర్తగా వెలుగొందిన యనమల రామకృష్ణుడు రాజకీయ ప్రస్థానం ఇప్పుడు ఒక కీలక మలుపులో ఉన్నట్లు కనిపిస్తోంది. నాలుగు దశాబ్దాలకు పైగా రాజకీయాల్లో ఓ వెలుగు వెలిగిన ఆయన, తాజాగా కాకినాడలో చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో పెను చర్చకు దారితీశాయి. "పదవుల కోసం నేను ఎవరినీ సాయం కోరలేదు.. భగవంతుడు అనుకున్నదే మన జీవితంలో జరుగుతుంది" అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు, ఆయన రాజకీయ విశ్రాంతికి సంకేతాలా అనే అనుమానాలను బలపరుస్తున్నాయి.టీడీపీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు యనమల రామకృష్ణుడు పార్టీలో అగ్రస్థానంలో ఉంటూ వచ్చారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా, అసెంబ్లీ స్పీకర్‌గా ఆయన రికార్డు సృష్టించారు. చంద్రబాబుకు నమ్మిన బంటుగా, పార్టీకి ఆర్థిక, రాజ్యాంగ పరమైన అంశాల్లో దిశానిర్దేశం చేస్తూ వచ్చారు. ఇటీవల ఎమ్మెల్సీగా ఆయన పదవీ కాలం ముగిసే వరకు ఏదో ఒక పదవిలో ఉంటూనే ఉన్నారు. అయితే, ఎమ్మెల్సీ గడువు ముగిసిన తర్వాత పార్టీ అధిష్టానం ఆయనకు తదుపరి ఏ బాధ్యత అప్పగించలేదు.యనమల రామకృష్ణుడు రాజ్యసభకు వెళ్లాలని ఆకాంక్షిస్తున్నట్లు పార్టీ వర్గాల్లో ఎప్పటి నుంచో ప్రచారం జరుగుతోంది. ఢిల్లీ స్థాయిలో పార్టీ వాణిని వినిపించేందుకు తనకున్న అనుభవం ఉపయోగపడుతుందని ఆయన భావించారు. కానీ, ప్రస్తుత రాజకీయ సమీకరణాల దృష్ట్యా అధిష్టానం ఆ దిశగా ఆలోచించడం లేదని స్పష్టమవుతోంది. "రాజ్యసభ అడిగితే వచ్చేది కాదు.. మనం అనుకున్నది భగవంతుడు చేయడు" అని యనమల అనడం వెనుక, తనకు పదవి దక్కదని ఆయన ముందే గ్రహించారా అనే చర్చ మొదలైంది. "ఇంకా నాకు పదవి ఇవ్వండి.. నేను పరిగెడతాను అని అడగలేను" అని చెప్పడం ద్వారా ఆయన తన అసహనాన్ని లేదా వైరాగ్యాన్ని ప్రదర్శించినట్లు కనిపిస్తోంది. యనమల రాజకీయ గ్రాఫ్ తగ్గడానికి ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలు కూడా కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు. కాకినాడ సెజ్ భూములపై ఆయన చేసిన వ్యాఖ్యలు సొంత పార్టీని ఇరకాటంలో పెట్టాయి. ఇది అధిష్టానానికి కొంత అసంతృప్తి కలిగించిందని సమాచారం. ఇటీవల హైదరాబాద్‌లో ఆయన అల్లుడు ఒక డ్రగ్స్ కేసులో పట్టుబడడం యనమల ప్రతిష్ఠను దెబ్బతీసింది. రాజకీయంగా క్లీన్ ఇమేజ్ ఉన్న ఆయనకు, ఈ ఘటన వ్యక్తిగతంగా, రాజకీయంగా పెద్ద ఎదురుదెబ్బగా మారింది."పార్టీ మనుగడ కోసం శత్రువులకు కూడా సాయం చేశాను" అని యనమల అనడం ద్వారా పార్టీ పట్ల తనకున్న నిబద్ధతను చాటుకుంటూనే, తన సేవలకు తగిన గుర్తింపు లభించలేదనే ఆవేదనను వెలిబుచ్చినట్లు అనిపిస్తోంది. 44 ఏళ్లుగా పార్టీ తనను పోషించిందని చెప్పడం ద్వారా కృతజ్ఞత చాటుకున్నప్పటికీ, భవిష్యత్తులో తనకు ప్రత్యక్ష రాజకీయ పదవులు ఉండకపోవచ్చనే వాస్తవాన్ని ఆయన జీర్ణించుకున్నట్లు తెలుస్తోంది.పార్టీ వర్గాల సమాచారం ప్రకారం.. టీడీపీ ఇప్పుడు యువ రక్తాన్ని ప్రోత్సహించే దిశగా అడుగులు వేస్తోంది. సీనియర్లకు గౌరవప్రదమైన స్థానం కల్పిస్తూనే, క్రియాశీలక పదవుల నుంచి వారిని తప్పించి కొత్త వారికి అవకాశం ఇవ్వాలని భావిస్తోంది. ఈ క్రమంలోనే యనమలకు ఇక 'రాజకీయ విశ్రాంతి' తప్పదని ఆయన సన్నిహితులు సైతం గుసగుసలాడుకుంటున్నారు.మొత్తానికి, కాకినాడ వేదికగా యనమల చేసిన ఈ భావోద్వేగ వ్యాఖ్యలు ఒక సుదీర్ఘ రాజకీయ అధ్యాయం ముగింపునకు నాందిగా కనిపిస్తున్నాయి. అడగకుండానే పదవులను పొందిన యనమల, ఇప్పుడు అడిగినా దక్కని పరిస్థితిని ముందే పసిగట్టి గౌరవప్రదంగా తప్పుకోవడమే మేలని భావిస్తున్నారా? కాలమే సమాధానం చెప్పాలి.


# కమలంలో కాసుల లొల్లి?




హైదరాబాద్ : రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల కోసం అధిష్టానం పంపిన నిధులు దుర్వినియోగమైనట్లు బీజేపీ నాయకత్వం ఒక అంచనాకు వచ్చినట్లు తెలిసింది. పార్టీ పంపిన ఫండ్స్ పూర్తిస్థాయిలో అభ్యర్థులకు చేరలేదని, మధ్యలో ఆయా జిల్లాల బాధ్యులు సగానికి పైగా 'స్వాహా' చేశారని గుర్తించినట్లు సమాచారం. పలు రకాల సమీక్షల అనంతరం అగ్రనేతలు ఈ అంచనాకు వచ్చినట్లు చర్చ జరుగుతున్నది. ముందుగా చెప్పిన ఓట్లు, సీట్లకు, ఫలితాలకు ఏ మాత్రం పొంతన కుదరకపోవడం తో.. అభ్యర్థుల ఓటమికి వీరే కారణమని భావిస్తున్నట్టు టాక్. ఈ నేపథ్యంలో ఫండ్స్ స్వాహా చేసిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, అవసరమైతే పార్టీ పదవుల నుంచి తొలగించాలని నిర్ణయానికి వచ్చినట్లు చర్చ జరుగుతున్నది.లోక్ సభ ఎన్నికల్లో 36 శాతం ఓట్లతో బీజేపీ ఎనిమిది స్థానాలను గెలుపొందింది. అంతేకా కుండా పార్టీకి ఎమ్మెల్యేలతోపాటు ఎమ్మెల్సీలు సైతం ఉన్నారు. పట్టణా ల ప్రాంతాల్లో బీజేపీకి పట్టు ఉన్నదని సర్వేల ద్వారా గుర్తించగా.. మున్సిపల్ ఎన్నికలపై ఆ పార్టీ భారీ ఆశలు పెట్టుకున్నది. గతంలో కంటే స్థానాలు పెరుగుతాయని, కొన్ని మేయర్, చైర్మన్లయినా కైవసం చేసుకుంటామని భావించింది. మహారాష్ట్ర మంత్రి ఆశీష్ షెలార్ కు కీలక బాధ్యతలు అప్పగించింది. అనంతరం ఎన్నికల కోసం భారీగా నిధులు సమకూర్చినట్లు తెలిసింది. అయితే ఫలితాలను చూసి నాయ కులు తీవ్ర నిరాశకు గురైనట్లు సమాచారం. దీంతో మున్సిపాలిటీలు, జిల్లాల వారీగా ఫలితాలపై పార్టీ సమీక్షించింది. కనీస స్థాయిలో కౌన్సిలర్లు, కార్పొరేటర్ స్థానాల్లో విజయం సాధించకపోవడం, చైర్మన్, మేయర్ స్థానాలను సైతం కైవసం చేసుకోవడంలో విఫలం కావడం పట్ల రాష్ట్ర నాయకత్వంపై అధిష్ఠానం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లుగా పార్టీ నాయకుల ద్వారా తెలిసింది.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వార్డులు, డివిజన్లను బీజేపీ ఏ, బీ, సీ, డీ గా విభజించింది. విజయా వకాశాలు ఏ మాత్రం లేని వాటిని డీ కేటగిరిలో చేర్చింది. ఆ తర్వాత ఏ, బీ, సీ కేటగిరీల వార్డులకు కొంత మొత్తాన్ని నిర్ణయించి పార్టీ జిల్లా అధ్యక్షులకు నిధులు పంపించినట్లు నేతల ద్వారా తెలిసింది. అయితే ఆ నిధుల్లో వారు అత్యధిక శాతం నొక్కేసినట్లు చర్చ జరుగుతున్నది. అంతేకాకుండా ఏ కేటగిరి డివిజన్లకు బీ, సీ కేటగిరి లకు నిర్ణయించిన మొత్తాన్ని అభ్యర్థులకు ఇచ్చినట్లు పార్టీ నాయకత్వం గుర్తించినట్లు తెలిసింది. ఇలా పది మంది జిల్లా అధ్యక్షులు పెద్ద ఎత్తున నిధులు స్వాహా చేసినట్లు అంచనాకు వచ్చిన రాష్ట్ర నాయక త్వం.. వారిపై చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది.ఉత్తర తెలంగాణలోని ఒక జిల్లాకు చెందిన మహిళా నాయకురాలిపై అక్కడి బీజేపీ నాయకులు రాష్ట్ర నాయకత్వానికి ఫిర్యాదు చేసినట్లుగా పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. పార్టీ పంపించిన నిధులను అభ్యర్థులకు ఇవ్వకుండా స్వాహా చేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. అయితే ఆమెకు అక్కడి ముఖ్య ప్రజాప్రతినిధి మద్దతు ఉన్నట్లు తెలిసింది. ఉత్తర తెలంగాణలో ఉద్యమాల జిల్లాగా గుర్తింపు ఉన్న మరో జిల్లాలో రెండంకెల ఓట్లు రాని వార్డులను సైతం ఏ గ్రేడ్ గా చూపించి నిధులను మెక్కేసినట్లు పార్టీ గుర్తించింది. అక్కడ పార్టీకి అంత పట్టులేదని ఆ తర్వాత జరిగిన సమీక్షలో పార్టీ ముఖ్యనేత చెప్పినట్లు సమాచారం. దీంతో సంబంధిత బాధ్యుడిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన కీలక నేతలు.. మొత్తం డబ్బులు కక్కాల్సిందేనని చెప్పినట్లు తెలిసింది. దీంతోపాటు మరికొన్ని జిల్లాల్లోనూ ఇదే తరహాలో నిధులు స్వాహా చేశారని పార్టీ నాయకత్వం గుర్తించినట్లు సమాచారం.గతంలో బీజేపీలో ఉన్న క్రమశిక్షణ, నిబద్ధత ఇప్పుడు కరువయ్యాయని పాత కేడర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నది. అయితే డబ్బులు ఇచ్చి పదవులు తెచ్చుకున్నామని అంతర్గతంగా తమ అనుచ రులకు చెబుతున్న నేతలు.. వచ్చే ఎన్నికల వరకు తమకు ఖర్చులకు డబ్బులు కావాలి కదా అనే రీతిలో మాట్లాడుతున్నట్లు చర్చ జరుగుతు న్నది. అయితే నిధుల స్వాహాలో ముఖ్యంగా పది జిల్లాల బాధ్యులను గుర్తించగా.. వారిని తొలగించడం ఎంత వరకు సాధ్యమనే కోణంలో రాష్ట్ర నాయకత్వం ఆలోచిస్తున్నట్లు తెలిసింది. దాని కంటే ముందు వారికి నోటీసులు ఇవ్వాలని భావిస్తున్నట్లు సమాచారం.

# నిధులు విదల్చని కేంద్రం

**- ఇవ్వాల్సింది రూ.32,284 కోట్లు.. ఇచ్చింది రూ.4,014 కోట్లే**
**- కూటమిలో ఉన్నా రాష్ట్రానికి మొరడిచేయే**
**- అర్థ వార్షిక లెక్కలతో ఆందోళన**



అమరావతి : ఎన్ఏ కూటమిలో భాగంగా ఉన్నప్పటికీ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రం పట్ల చిన్నచూపు చూస్తూనే ఉంది. రాష్ట్రంలో డబుల్ ఇంకిస్ సర్కారు ఉందని చెబుతున్న మాటలకు ఆచరణకు పొంతన కనవడటం లేదు. కేంద్రం నుంచీ రాష్ట్రానికి రాణా ల్సిన గ్రాంట్లలో భారీ ఎత్తున కోత పడటమే దీనికి తాజా నిదర్శనం. ఈ సంవత్సరపు వార్షిక బడ్జెట్ ప్రతిపాదనల్లో 32,284 కోట్ల రూపాయిలు గ్రాంట్లుగా కేంద్రం నుండి వస్తాయని రాష్ట్ర ప్రభుత్వం చూపించింది. దాదాపు బర్థ సంవత్సర కాలం ముగుస్తుందగా ఇప్పటి వర కు వచ్చింది కేవలం నాలుగు వేల కోట్ల రూపాయలు మాత్రమే కావడం గమనార్హం. అంచనా వేసిన మొత్తంలో నాల్గవ వంతు కూడా లేకపోవడం అధికార యంత్రాంగంలో చర్చనీయాంశంగా మారింది. ప్రధానంగా కేంద్రం ఇచ్చే గ్రాంట్లు కేంద్రం పన్నుల్లో వాటా నిధులే రాష్ట్రానికి కీలకంగా ఉంటాయి. ఈ నిధుల ఆధారంగానే అనేక అభివృద్ధి కార్యక్రమాలకు ప్రణాళికలు రూపొందించుకుంటున్నారు. అయితే, ఆ నిధుల్లోనే భారీగా కోత పడుతుండటం అధికారులన ఆందోళనకు గురిచేస్తోంది. వారు చెబుతున్న లెక్కల ప్రకారం రావాల్సిన మొత్తంలో కేవలం 12 శాతం మాత్రమే ఇప్పటి వరకు కేంద్ర నిధులు రాష్ట్రానికి అందాయి. అరునెలల కాలానికి 50 శాతం నిధులు రావాల్సిఉండగా, 25 శాతం కూడా రాకపోవడం గమనార్హం. కే ంద్ర వనల్లో రాష్ట్ర వాటా కూడా ఇప్పటివరకు 42 శాతమే చేతికందింది. ఏడాది మొత్తానికి రూ.10,807 కోట్లు రావాల్సి ఉండగా, ఆర నెలల్లో రూ.17,187 కోట్లు మాత్రమే రావడం గమనార్హం. కేంద్ర ప్రభుత్వంలో రాష్ట్రం కీలకంగా ఉన్నప్పటికీ రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు పట్టించుకోవడం లేదని, కేంద్రంపై వత్తిడి తేలేకపోతున్నారని విమర్శలు ఉన్నాయి. దీనిని అలుసుగా తీసుకుంటున్న కేంద్రం క నాదా నిధుల ఎగవేతకు పాల్పడుతోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. మిగిలిన ఆదాయాన్ని చూసినా అన్ని రంగాల్లోనూ లక్ష్యాని కన్నా తక్కువగా నిధులు సమకూరాయి. పన్నేతర ఆదాయం కేవలం 13 శాతంగానే నమోదైంది.

ఆదాయ లోటు 140 శాతానికి చేరుకోవడం ఆందోళన కలిగిస్తోందని అధికారులు అంటున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో పన్నులు గ్రాంట్లు ద్వారా రూ.2.17 లక్షల కోట్లు వస్తాయ ని అంచనా వేయగా, 74 వేల కోట్లు మాత్రమే వచ్చాయి. అంచనా మేరకు కేంద్రం నుండి నిధులు కారపోవరంలో రూ.63 వేల కోట్లు రుణం తీసుకోవాల్సివచ్చింది. ఫలితంగా ఐడ్జెట్లో రూ.79,926 కోట్లు రుణం తీసుకోవాలని ప్రతిపాదించగా, ఆరు నెలల్లోనే 78 శాతానిడి పైగా రుణం సేకరించాల్సి వచ్చింది. దీంతో మిగిలిన ఆరు నెలలకు తీసుకునేందుకు అవకాశం ఉన్న రుణం కేవలం రూ.17 వేల కో ట్ల వరకు మాత్రమే ఉన్నట్లు తేలింది. భారీగా ఆదాయ లోటు:

ఆదాయం కన్నా వ్యయం ఎక్కువగా ఉండడంతో లోటు కూడా అదే స్థాయిలోకి చేరుకుంటోంది. ఈ ఏడాది ఆదాయ లోటు రూ.33,185 కోట్ల వరకు ఉంటుందని అంచనా వేయగా, తొలి ఆరు నెలలకే రూ.46,652 కోట్లకు లోటు చేరుకోవడం గమనార్హం. ద్రవ్య లోటు రూ డా రూ.79,926 కోట్లు ఉంటుందని అంచనా వేయగా,ఇప్పటికే రూ.62 వేల కోట్లు వరకు పెరిగిపోయింది.

# తెల్లశనగలు తింటే.. బరువు, షుగర్.. రెండూ తగ్గుతాయట..!



సరైన ఆహారం, జీవశైలి మార్పులతో షుగర్ కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు. మధుమేహంతో బాధపడే వారు తప్పకుండా ఎంతో జాగ్రత్తగా ఉండాల్సి ఉంటుంది. లేకపోతే ఇతర దీర్ఘకాలిక వ్యాధుల వ్యాధుల బారిన పడే ఛాన్స్ కూడా ఉంది. ముఖ్యంగా కొంతమంది అయితే మధుమేహంతో బాధపడేవారు ఎన్నో రకాల జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటారు అయినప్పటికీ రక్తంలోని చక్కర పరిమాణాలు పెరుగుతూ తగ్గుతూ ఉంటాయి. మధుమేహం.. ప్రస్తుతం షుగర్ వ్యాధి కామన్‌గా మారిపోయింది. సరిలేని లైఫ్‌స్టైల్ కారణంగా నేటి రోజుల్లో చాలా మంది ఈ షుగర్ బారిన పడుతున్నారు.

ఒక్కసారి షుగర్ ఎటాక్ అయిందంటే.. దానిని పూర్తిగా నిర్మూలించలేం.. కానీ, సరైన ఆహారం, జీవశైలి మార్పులతో షుగర్ కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు. మధుమేహంతో బాధపడే వారు తప్పకుండా ఎంతో జాగ్రత్తగా ఉండాల్సి ఉంటుంది. లేకపోతే ఇతర దీర్ఘకాలిక వ్యాధుల వ్యాధుల బారిన పడే ఛాన్స్ కూడా ఉంది. ముఖ్యంగా కొంతమంది అయితే మధుమేహంతో బాధపడేవారు ఎన్నో రకాల జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటారు అయినప్పటికీ రక్తంలోని చక్కర పరిమాణాలు పెరుగుతూ తగ్గుతూ ఉంటాయి. రక్తంలోని చక్కర పరిమాణాలు పెరగడంతో పాటు తగ్గడం వంటి సమస్యలకు అనేక కారణాలు ఉండవచ్చు. నిజానికి మంచి ఆహారం తీసుకుంటేనే షుగర్ లెవెల్ ఎల్లప్పుడు కంట్రోల్ గా ఉంటాయి. లేదంటే పెరగడం తగ్గడం వంటి సమస్యలు వస్తాయి. అల్పాహారంలో ఎల్లప్పుడూ తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగిన ఆహార పదార్థాలు ఎక్కువగా ఉండేటట్టు చూసుకోండి.

ఇలాంటివి తింటేనే షుగర్ కంట్రోల్ అవుతుంది. ముఖ్యంగా షుగర్ లెవెల్స్ ఎక్కువగా ఉన్నవారు ప్రతిరోజు తెల్ల శనగలను ఉడికించి తీసుకుంటే మంచి ఫలితాలు పొందుతారు. తెల్ల శెనగల్లు ఐరన్‌తో పాటు పొటాషియం ఎక్కువ, తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువ కలిగి ఉంటాయి. కాబట్టి రోజు తినడం వల్ల డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది. తెల్ల శనగలను తినడం వల్ల సులభంగా బరువు కూడా తగ్గొచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇందులో పుష్కలంగా ఫైబర్ లభిస్తుంది. ఇది వెయిట్ లాస్ అయ్యేలా చేస్తుంది. అలాగే తెల్ల శనగలను తినడం వల్ల జీర్ణ క్రియ సమస్యలు కూడా పూర్తిగా తగ్గిపోతాయని నిపుణులు తెలుపుతున్నారు.

## వాల్‌నట్స్ తినడం వల్ల ఆరోగ్యానికి ఎన్ని లాభాలో..!



రక్తంలో చక్కెర స్థాయిలను కూడా నియంత్రణలో ఉంచుతాయి. వాల్‌నట్‌లలోని ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచడానికి, మలబద్ధకాన్ని నివారించడానికి సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో వాల్‌నట్లు తినడం వల్ల జీర్ణవ్యవస్థ బాగుంటుంది. వాల్‌నట్ చర్మాన్ని మెరిపిస్తుంది, ముడతలు తగ్గిస్తుంది. ఉదయం ఖాళీ కడుపున 2 వాల్‌నట్లు నానబెట్టినవి తీసుకోవాలి.

వాల్‌నట్స్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీరానికి బోలెడు లాభాలు కలుగుతాయని ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల ఎంతో ఆరోగ్యం అంటున్నారు. ఇందులో ఉండే విటమిన్ లు డయాబెటిస్, బరువు తగ్గించడం, ఎముకలను దృఢంగా ఉంచడంలో కీలక ప్రాత పోషిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ వాల్‌నట్స్ తినటం వల్ల కలిగే మరిన్ని లాభాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. వాల్‌నట్లు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వాల్‌నట్స్‌లో ఒమెగా-3 ఫ్యాటి యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచి మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి. వాల్‌నట్‌లలోని ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, యాంటీఆక్సిడెంట్లు మెదడు పనితీరును మెరుగుపరచడానికి, జ్ఞాపకశక్తిని పెంచడానికి సహాయపడతాయి. రోజు రెండు వాల్‌నట్స్ తినటం వల్ల దీనిలోని యాంటీఆక్సిడెంట్లు కొన్ని రకాల క్యాన్సర్‌ల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. వాల్‌నట్‌లు ఫైబర్, ప్రోటీన్‌లకు గొప్ప మూలం, ఇవి మిమ్మల్ని ఎక్కువసేపు నిండుగా ఉంచడంలో సహాయపడతాయి. ఇది బరువు తగ్గడానికి దోహదం చేస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను కూడా నియంత్రణలో ఉంచుతాయి. వాల్‌నట్‌లలోని ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచడానికి, మలబద్ధకాన్ని నివారించడానికి సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో వాల్‌నట్లు తినడం వల్ల జీర్ణవ్యవస్థ బాగుంటుంది. వాల్‌నట్ చర్మాన్ని మెరిపిస్తుంది, ముడతలు తగ్గిస్తుంది. ఉదయం ఖాళీ కడుపున 2 వాల్‌నట్లు నానబెట్టినవి తీసుకోవాలి.

## బీపీ, డయాబెటిస్ ఉన్నవారు అరటిపండ్లు తింటే ఏమవుతుంది..?




రక్తంలో పెరిగిన చక్కెర స్థాయి శరీరానికి అనేక విధాలుగా హాని కలిగించడం ప్రారంభిస్తుంది. అందుకే డయాబెటిక్ రోగులు తమ ఆహారంపై ఎక్కువ శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా చక్కెరను పూర్తిగా నివారించాలని సలహా ఇస్తారు. ఇప్పుడు డయాబెటిక్ రోగులు అరటిపండ్లు తినవచ్చా లేదా అనే ప్రశ్న తలెత్తుతుంది? డయాబెటిస్ అనేది ఒక జీవక్రియ రుగ్మత, దీనికి సకాలంలో చికిత్స చేయకపోతే బాధితులకు అది తీవ్రమైన హాని కలిగించవచ్చు. శరీరంలో ఇన్సులిన్ సరిగ్గా పనిచేయనప్పుడు డయాబెటిస్ వస్తుంది. ఇన్సులిన్ అనేది క్లోమంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్. శరీరంలో చక్కెర పరిమాణాన్ని నియంత్రించడం దీని పని. మనం ఏం తిన్నా, తాగినా, మన శరీరం దానిని కార్బోహైడ్రేట్‌లుగా విచ్ఛిన్నం చేసి చక్కెరగా మారుస్తుంది. దీని తరువాత, ఇన్సులిన్ అనే హార్మోన్ శరీర కణాల నుండి చక్కెరను గ్రహించి శక్తిగా మారుస్తుంది. కానీ, డయాబెటిస్ వచ్చినప్పుడు, శరీరం ఇన్సులిన్ ఉత్పత్తి తగ్గుతుంది.

లేదా ఇన్సులిన్ సరిగ్గా పనిచేయదు. ఈ పరిస్థితిలో రక్తంలో చక్కెర పరిమాణం చాలా పెరుగుతుంది. అయితే, బీపీ, షుగర్ బాధితులు అరటి పండు తింటే ఏమౌతుందో తెలుసా..? రక్తంలో పెరిగిన చక్కెర స్థాయి శరీరానికి అనేక విధాలుగా హాని కలిగించడం ప్రారంభిస్తుంది.

అందుకే డయాబెటిక్ రోగులు తమ ఆహారంపై ఎక్కువ శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా చక్కెరను పూర్తిగా నివారించాలని సలహా ఇస్తారు. ఇప్పుడు డయాబెటిక్ రోగులు అరటిపండ్లు తినవచ్చా లేదా అనే ప్రశ్న తలెత్తుతుంది? ఈ విషయం గురించి పలువురు డైటీషియన్లు, వైద్య నిపుణులు చెబుతున్న ప్రకారం..మధుమేహం లేదా ప్రీ-డయాబెటిస్‌తో బాధపడుతున్న వ్యక్తులు వీలైనంత వరకు అరటిపండ్లకు దూరంగా ఉండాలి. కానీ అరటిపండ్లలో పొటాషియం, విటమిన్ సి, ఫైబర్ వంటి పోషకాలు ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా మంచిది. కానీ వాటిని తినడానికి ఒక మార్గం ఉంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, మీకు డయాబెటిస్ ఉంటే రోజుకు ఒక అరటిపండు తినవచ్చు. అయితే, అరటిపండ్లలో సహజ చక్కెర అధికంగా ఉంటుంది కాబట్టి, దానిని ప్రోటీన్ మూలంతో కలిపి తీసుకోవడం మంచిది. అరటిపండ్ల గ్లైసెమిక్ ఇండెక్స్ 51. ఇతర తక్కువ +× మూలాలు లేదా ప్రోటీన్ వనరులతో వాటిని తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవు. ఇది కాకుండా, ఎక్కువగా పండిన అరటిపండ్లను తినకుండా ఉండండి.


## ఈ మాత్రలు వేసుకుంటున్నారా..?



ఆధునిక జీవనశైలిలో నిద్రలేమి, ఆందోళన సర్వసాధారణ సమస్యలు. వీటిని తగ్గించుకునేందుకు చాలామంది వైద్యుల సలహా లేకుండానే నిద్ర మాత్రలు, ఆందోళన నివారణ మందులు వాడుతుంటారు. అయితే, ఇటీవల ఓ షాకింగ్ అధ్యయనం ఈ మందుల వాడకానికి, ప్రాణాంతక నరాల వ్యాధికి మధ్య సంబంధం ఉందని వెల్లడించింది. ఈ పరిశోధన ప్రజారోగ్య నిపుణులలో తీవ్ర కలకలం రేపింది. ఈ మందుల వాడకం పట్ల అప్రమత్తంగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆధునిక జీవనశైలిలో నిద్రలేమి, ఆందోళన అనేవి సాధారణ సమస్యలుగా మారాయి. ఈ సమస్యలను అధిగమించడానికి చాలామంది వైద్యుల సలహా లేకుండానే నిద్ర మాత్రలు, ఆందోళన నివారణ మందులు వాడుతుంటారు. అయితే, ఇటీవల నిర్వహించిన ఓ షాకింగ్ అధ్యయనం ఈ మందుల వాడకానికి, ఒక ప్రాణాంతక నరాల వ్యాధికి మధ్య సంబంధం ఉందని వెల్లడించింది. ఇది ప్రజారోగ్య నిపుణులలో తీవ్ర కలకలం రేపుతోంది.

ఆందోళన, నిద్రలేమి సమస్యలకు వాడే కొన్ని రకాల మందులు పెరిఫెరల్ న్యూరోపతి అనే తీవ్రమైన నరాల వ్యాధికి కారణం కాగలవని ఈ అధ్యయనం సారాంశం. పెరిఫెరల్ న్యూరోపతి అంటే మెదడు, వెన్నుపాము వెలుపల ఉన్న నరాల వ్యవస్థకు నష్టం కలగడం. ఈ నరాలు చేతులు, కాళ్ళకు, ఇతర శరీర భాగాలకు సంకేతాలను పంపుతాయి. ఈ నరాలు దెబ్బతిన్నప్పుడు, తిమ్మిర్లు, మంట, నొప్పి, బలహీనత వంటి లక్షణాలు కనిపిస్తాయి. కొన్ని సందర్భాలలో, ఇది తీవ్రమైన శారీరక అంగవైకల్యానికి దారితీస్తుంది. ఈ పరిశోధన కోసం శాస్త్రవేత్తలు పెద్ద సంఖ్యలో వ్యక్తుల ఆరోగ్య రికార్డులను విశ్లేషించారు. నిద్ర, ఆందోళనకు మందులు వాడుతున్న వారిలో పెరిఫెరల్ న్యూరోపతి వచ్చే ప్రమాదం గణనీయంగా అధికం అని గుర్తించారు. మందుల మోతాదు, వాడిన సమయం పెరిగే కొద్దీ ప్రమాదం కూడా పెరుగుతుందని అధ్యయనం తెలియజేసింది. ఈ పరిశోధన ప్రజలకు ఒక తీవ్రమైన హెచ్చరిక. నిద్రలేమి లేదా ఆందోళనతో బాధపడేవారు స్వీయ వైద్యం మానుకోవాలి. తప్పనిసరిగా వైద్య నిపుణులను సంప్రదించాలి. వారు సూచించిన చికిత్సా పద్ధతులను అనుసరించాలి. మందుల వాడకం అవసరమైతే, వాటి ప్రయోజనాలు, ప్రమాదాల గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలి. దీర్ఘకాలిక వాడకం వల్ల వచ్చే దుష్ప్రభావాలపై అప్రమత్తంగా ఉండాలి. జీవనశైలి మార్పులు, యోగా, ధ్యానం లాంటివి నిద్రలేమి, ఆందోళనను తగ్గించడంలో సహాయపడతాయి. ఈ అధ్యయనం వెలుగులో, నిద్ర, ఆందోళన మందుల వాడకం పట్ల మరింత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆందోళన నివారణ మందులు వాడుతుంటారు. అయితే, ఇటీవల ఓ షాకింగ్ అధ్యయనం ఈ మందుల వాడకానికి, ప్రాణాంతక నరాల వ్యాధికి మధ్య సంబంధం ఉందని వెల్లడించింది. ఈ పరిశోధన ప్రజారోగ్య నిపుణులలో తీవ్ర కలకలం రేపింది. ఈ నరాలు చేతులు, కాళ్ళకు, ఇతర శరీర భాగాలకు సంకేతాలను పంపుతాయి. ఈ నరాలు దెబ్బతిన్నప్పుడు, తిమ్మిర్లు, మంట, నొప్పి, బలహీనత వంటి లక్షణాలు కనిపిస్తాయి. కొన్ని సందర్భాలలో, ఇది తీవ్రమైన శారీరక అంగవైకల్యానికి దారితీస్తుంది. ఈ పరిశోధన కోసం శాస్త్రవేత్తలు పెద్ద సంఖ్యలో వ్యక్తుల ఆరోగ్య రికార్డులను విశ్లేషించారు. నిద్ర, ఆందోళనకు మందులు వాడుతున్న వారిలో పెరిఫెరల్ న్యూరోపతి వచ్చే ప్రమాదం గణనీయంగా అధికం అని గుర్తించారు. మందుల మోతాదు, వాడిన సమయం పెరిగే కొద్దీ ప్రమాదం కూడా పెరుగుతుందని అధ్యయనం తెలియజేసింది. ఈ పరిశోధన ప్రజలకు ఒక తీవ్రమైన హెచ్చరిక. నిద్రలేమి లేదా ఆందోళనతో బాధపడేవారు స్వీయ వైద్యం మానుకోవాలి. ఈ మందుల వాడకం పట్ల అప్రమత్తంగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆధునిక జీవనశైలిలో నిద్రలేమి, ఆందోళన అనేవి సాధారణ సమస్యలుగా మారాయి. ఈ సమస్యలను అధిగమించడానికి చాలామంది వైద్యుల సలహా లేకుండానే నిద్ర మాత్రలు, ఆందోళన నివారణ మందులు వాడుతుంటారు. అయితే, ఇటీవల నిర్వహించిన ఓ షాకింగ్ అధ్యయనం ఈ మందుల వాడకానికి, ఒక ప్రాణాంతక నరాల వ్యాధికి మధ్య సంబంధం ఉందని వెల్లడించింది. ఇది ప్రజారోగ్య నిపుణులలో తీవ్ర కలకలం రేపుతోంది. ఆందోళన, నిద్రలేమి సమస్యలకు వాడే కొన్ని రకాల మందులు పెరిఫెరల్ న్యూరోపతి అనే తీవ్రమైన నరాల వ్యాధికి కారణం కాగలవని ఈ అధ్యయనం సారాంశం.

## ఇవి తింటే రక్తహీనతకు చెక్....!



రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో వ్యాయామం కీలక పాత్ర పోషిస్తుంది. నడక, యోగా రెండూ ఈ లక్ష్యాన్ని చేరుకోగలవు. అయితే, ఏది మెరుగైనది? వాటి ప్రయోజనాలు ఏమిటి? అనే సందేహాలు సాధారణమే. ఈ రెండింటి మధ్య తేడాలు, వాటిని మీ దినచర్యలో ఎప్పుడు, ఎలా చేర్చుకోవచ్చు అన్న వివరాలను ఇప్పుడు చూద్దాం. మీ ఆరోగ్యానికి ఏది సరైనదో ఎంచుకోడానికి ఇది మీకు సహాయపడుతుంది. శరీరానికి అత్యవసరమైన పోషకాలలో ఐరన్ ఒకటి. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి, శరీరంలోని అన్ని భాగాలకు ఆక్సిజన్ రవాణాకు కీలకం. ఐరన్ లోపం వల్ల రక్తహీనత, అలసట, బలహీనత లాంటి సమస్యలు వస్తాయి.


మాంసాహారులకు ఐరన్ తేలికగా లభిస్తుందని చాలామంది భావిస్తారు, కానీ శాకాహారులకు కూడా ఐరన్ పుష్కలంగా అందించే ఆహారాలు చాలా ఉన్నాయి. వాటిని మీ దైనందిన ఆహారంలో చేర్చుకుంటే, ఐరన్ లోపాన్ని సమర్థవంతంగా నివారించవచ్చు. ముఖ్యంగా, ఆకుకూరలు ఐరన్‌కు అద్భుతమైన మూలం. పాలకూర, బచ్చలికూర, మెంతికూర లాంటివి ఐరన్ తో పాటు విటమిన్లు, ఖనిజాలు కూడా అందిస్తాయి. ఇవి శరీరానికి బలాన్ని చేకూర్చి, రక్తహీనతను నివారిస్తాయి. పప్పు ధాన్యాలు కూడా ఐరన్‌తో నిండి ఉంటాయి. కందిపప్పు, పెసరపప్పు, శనగపప్పు లాంటివి ఆహారంలో చేర్చుకోవడం చాలా మంచిది.

వీటిలో ఫైబర్, ప్రోటీన్లు కూడా అధికంగా ఉంటాయి. గింజలు, విత్తనాలు కూడా ఐరన్ సమృద్ధిగా అందిస్తాయి. నువ్వులు, గుమ్మడి గింజలు, చియా సీడ్స్, అవిసె గింజలు, జీడిపప్పు, బాదం లాంటి వాటిలో ఐరన్ అధికం. వీటిని స్నాక్స్ లా తినవచ్చు లేదా వంటలలో చేర్చుకోవచ్చు. చిక్కుళ్ళు కూడా మంచి ఐరన్ వనరులు. రాజ్మా, చోలే, బ్లాక్ బీన్స్ లాంటివి ఐరన్ తో పాటు ఫైబర్ ను కూడా అందిస్తాయి. వీటితో పాటు, బంగాళాదుంపలు, పుట్టగొడుగులు, డార్క్ చాక్లెట్, టోఫు (సోయా పనీర్), ఎండు పండ్లు (ముఖ్యంగా ఖర్జూరం, ఎండు ద్రాక్ష) వంటివి కూడా ఐరన్ ను అధికంగా కలిగి ఉంటాయి. ఐరన్ శరీరం శోషించుకోవడానికి విటమిన్ సి చాలా అవసరం. కాబట్టి, ఐరన్ అధికంగా ఉన్న ఆహారాలతో పాటు నిమ్మకాయ, నారింజ, ఉసిరి వంటి విటమిన్ సి ఉన్న పండ్లను ఆహారంలో చేర్చుకోవడం తెలివైన పని. ఈ శాకాహారాలను క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా ఐరన్ లోపం బారిన పడకుండా ఆరోగ్యంగా జీవించవచ్చు.

## కొవ్వును వెన్నలాగా కరిగించే బటర్ ఫ్రూట్..!



ఇది మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గించి.. మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. తద్వారా రక్తనాళాలు కూడా ఆరోగ్యవంతంగా ఉంటాయి. ఇది గుండె సమస్యలను స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇందులో విటమిన్ ఇ కెరోటనాయిడ్స్ ఉండటం వల్ల ఇది కంటి ఆరోగ్యానికి, చర్మానికి మేలు చేస్తుంది. ఈ బట్టర్ ఫుడ్ రెగ్యులర్ గా డైట్ లో చేర్చుకోవడం వల్ల డయాబెటిస్ వంటివి కూడా నియంత్రణలో ఉంటాయి. అవకాడో ఆరోగ్యకరమైన, పోషకాలు అధికంగా ఉండే పండు. మార్కెట్లో దీని ధర చాలా ఎక్కువగా ఉంటుంది. అందుకే ప్రజలు దీనిని తినడానికి ఇష్టపడరు. మీరు అవకాడోను క్రమం తప్పకుండా తీసుకుంటే, అది ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్యం బాగుంటే, మీకు డాక్టర్‌తో అవసరమే ఉండదని చెబుతున్నారు. ప్రధానంగా ఇది గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది. ఇందులో మోనో అన్సాచ్యురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇది గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇందులో మోనో అన్‌శాచ్యురేటెడ్ కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. అవకాడోలో విటమిన్ ఖ, జ, దీ5, దీ6, జు వంటి విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. అవకాడోలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. గుండె సంబంధిత వ్యాధుల నుండి రక్షిస్తుంది. అవకాడోలో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను మెరుగుపరచుతుంది. బరువు తగ్గాలనుకునేవారికి ఇది బెస్ట్ ఫుడ్.




# ‘జననాయగన్’ లీక్‌పై విశ్వనాయకుడి స్పందన..



విడుదలకు ముందే ‘జననాయగన్’ సినిమా లీక్ అవ్వడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. దీనిపై టాలీవుడ్, కోలీవుడ్ ఇలా దక్షిణాది అగ్ర హీరోలంతా ఆందోళన వ్యక్తం చేస్తూ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తున్నారు. విడుదలకు ముందే ‘జననాయగన్’ సినిమా లీక్ అవ్వడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. దీనిపై టాలీవుడ్, కోలీవుడ్ ఇలా దక్షిణాది అగ్ర హీరోలంతా ఆందోళన వ్యక్తం చేస్తూ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తున్నారు. ‘జననాయగన్’ విడుదలకు ముందే ఇంటర్‌నెట్‌లో దర్శనమవ్వడంతో షాక్ అయిన దర్శక నిర్మాతలు తక్షణమే పైరసీ కంటెంట్‌ను ఆన్‌లైన్ నుంచి తొలగించాలని, లేదంటే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని వార్నింగ్ ఇచ్చారు. లీక్ అయినా కొన్ని సన్నివేశాలను సోషల్ మీడియాలో షేర్ చేయడం కూడా చట్టపరమైన నేరమేనని ఎవరూ షేర్ చేయొద్దంటూ అభిమానులకు విజ్ఞప్తి చేశారు. సినీ ప్రముఖులు దీనిపై వరుసగా స్పందిస్తున్నారు. చిరంజీవి, రజనీకాంత్, మోహన్‌బాబు, విజయ్ దేవరకొండ ఇలా స్టార్స్ అందరూ స్పందించారు. తాజాగా విశ్వనాయకుడు కమల్‌హాసన్ కూడా స్పందించారు. ‘సెన్సార్ బోర్డ్ జాప్యం వల్లే సినిమా లీక్ అయింది. ‘జననాయగన్’ సినిమా లీక్ అవడం అనుకోకుండా జరిగింది కాదు. ఇది వ్యవస్థ వైఫల్యం. ఈ సినిమాకు సంబంధించిన అన్ని పనులు అనుకున్న సమయంలో జరిగి ఉంటే ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదు. సెన్సార్ బోర్డులో జరిగిన విపరీతమైన జాప్యం సినిమా పైరసీ అయ్యేదాకా తీసుకొచ్చింది. పైరసీ రాజకీయాలకు అతీతమైనది. అది కళపైన, కళాకారుడి పైన చేసే దాడి. వందలాది మంది కళాకారులు, సాంకేతిక నిపుణులు కష్టాన్ని ఇబ్బందుల్లో పెడుతుంది. మనం ప్రేమించే సినిమాను నిలబెడుతున్న వాళ్లపై, నిజాయతీగా పన్ను చెల్లిస్తున్న నిర్మాతలు, థియేటర్ యజమానులపై ఇది తీవ్రమైన ప్రభావం చూపుతుంది. వ్యవస్థ విఫలమైనప్పుడు సినిమాను ఎవరు కాపాడతారు? విడుదల విషయంలో చట్టపరమైన ఇబ్బందులు ఎదురైనప్పుడు విచారణ వేగవంతం చేయాలి. గతంలో మీరు నాకు అండగా నిలిచినట్లే, నిజమైన సినిమా ప్రేమికులు ఈ సమయంలో ఏకమవ్వాలి. ఈ సినిమాను థియేటర్లలోనే చూద్దాం. అందరూ దానికి సహకరించండి’ అని కమల్ హాసన్ ట్వీట్‌లో పేర్కొన్నారు. విజయ్ హీరోగా నటించిన ఈ చిత్రానికి హెచ్.వినోద్ దర్శకుడు. అనేకమైన కారణాలతో ఈ చిత్రం ఇప్పటికే చాలాసార్లు విడుదల వాయిదా పడింది. జననాయగన్ లీక్ ఘటనపై విజయ్ దేవరకొండ కూడా స్పందించారు. తన కెరీర్ లోనూ ఇలాంటి బాధను అనుభవించానని విజయ్ తెలిపారు. జననాయగన్ సినిమాను రిలీజ్ కు ముందు లీక్ చేయడం ఆగ్రహం తెప్పిస్తోంది. నా కెరీర్ ప్రారంభంలో ఇలాంటి బాధాకర ఘటన ఎదుర్కొన్నా. ఆ టైమ్ లో ఎవరో కావాలని చేశారని అనిపించింది. ఆశలన్నీ కోల్పోయాను. సినిమా అనేది హీరోగా నా ఒక్కరికే కాదు.. దర్శకులు, నిర్మాతలు, నటీనటులు..ఇలా అందరి కల. జననాయగన్ సినిమా లీక్ వెనక ఎవరున్నారు అనేది వీలైనంత త్వరగా గుర్తించాలి. ఇతరుల గురించి ఒక్క క్షణం ఆలోచించకుండా తప్పులు చేసేవారు ఎలా ఉంటారో ఈ ఘటనతో మరోసారి అర్థమవుతోంది. జననాయగన్ సినిమా టీమ్ అందరికీ నా మద్దతు తెలియజేస్తున్నా’ అన్నారు.


# స్టాండప్ కామెడీ పేరుతో కామెంట్స్.. మెగా ఫ్యాన్స్ ఫుల్ ఫైర్.. ఏమైందంటే?



స్టాండప్ కామెడీ పేరుతో సినీ ప్రముఖులపై చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారి తీసిన ఘటన ఇప్పుడు టాలీవుడ్ లో చర్చనీయాంశమైంది. హైదరాబాద్ కు చెందిన స్టాండప్ కమెడియన్ అనుదీప్ కటికల ఇటీవల తన షోలో చేసిన కామెంట్లు తీవ్ర విమర్శలకు గురవుతున్నాయి. ముఖ్యంగా సినీ ప్రముఖుల వ్యక్తిగత జీవితాలను ప్రస్తావిస్తూ చేసిన రోస్ట్ కామెడీపై అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతం లో జరిగిన ఒక కామెడీ షోలో మెగా ఫ్యామిలీ మెంబర్స్ పవన్ కళ్యాణ్, రామ్ చరణ్, ఉపాసన కామినేని, నిహారిక కొణిదెలపై అనుదీప్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వివాదస్పదంగా మారాయి. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితం, వివాహాల గురించి ప్రస్తావించడం, అలాగే నిహారిక విడాకుల అంశాన్ని కామెడీలోకి తేవడం ఇప్పుడు మెగా అభిమానులను తీవ్రంగా ఆగ్రహానికి గురిచేసింది. కామెడీలో విమర్శలు సహజమే అయినప్పటికీ, వ్యక్తిగత విషయాలు, కుటుంబ సంబంధాలు వంటి సున్నితమైన అంశాలను ఎద్దేవా చేయడం సరైంది కాదని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. రామ్ చరణ్ సంపాదన కంటే ఉపాసన ఆస్తి ఎక్కువ అనే వ్యాఖ్యలు, పవన్ కళ్యాణ్ వ్యక్తిగత విషయాలపై చేసిన జోకులు కేవలం వినోదం కంటే అవమానంగా ఉన్నాయని ఫ్యాన్స్ ఆరోపిస్తున్నారు. ఆ వీడియో క్లిప్పులు సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ కావడంతో వివాదం మరింత ముదిరింది. అంతేకాకుండా గతంలో నందమూరి బాలకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్ పై కూడా అనుదీప్ చేసిన వ్యాఖ్యలు నెటిజన్ల ఆగ్రహానికి కారణమయ్యాయి. ఈ నేపథ్యంలో కమెడియన్ ప్రవర్తనపై కఠిన చర్యలు తీసుకోవాలని సోషల్ మీడియా వేదికగా డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. పెద్ద ఎత్తున నెటిజన్లు స్పందిస్తున్నారు. జనసేన పార్టీ నేత సందీప్ పంచకర్ల తీవ్రంగా స్పందిస్తూ.. అనుదీప్ కటికల వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఒకవేళ క్షమాపణ చెప్పకపోతే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దీంతో రోస్ట్ కామెడీ వివాదం మరింత వేడెక్కింది. పశ్చిమ దేశాల్లో ఆ కామెడీకి ప్రాధాన్యం ఉన్నప్పటికీ, భారతీయ సంస్కృతి, మనోభావాలకు అనుగుణంగా కొన్ని పరిమితులు ఉండాల్సిన అవసరం ఉందని పలువురు భావిస్తున్నారు. కొందరు అయితే కమెడియన్ పై చర్యలు తీసుకోవాలని, అవసరమైతే పోలీసు కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు, కొందరు ఆర్టిస్ట్ భావ ప్రకటన స్వేచ్ఛ ఉన్నప్పటికీ, అది బాధ్యతతో కూడి ఉండాలని సూచిస్తున్నారు. మొత్తానికి ఆ ఘటన స్టాండప్ కామెడీ పరిమితులపై మరోసారి చర్చకు దారితీసింది. ఎంటర్టైన్మెంట్ పేరుతో వ్యక్తుల గౌరవాన్ని దెబ్బతీయడం ఎంతవరకు కరెక్ట్ అనే ప్రశ్న మళ్లీ ముందుకు వచ్చింది. పరిస్థితి మరింత మారకముందే అనుదీప్ కటికల స్పష్టత ఇవ్వడం లేదా క్షమాపణ చెప్పడం అవసరమని పలువురు అభిప్రాయపడుతున్నారు. మరేం జరుగుతుందో.. అనుదీప్ ఎలా స్పందిస్తాడో వేచి చూడాలి.

# హీరోనవుతానంటే? నెత్తి మీద రూపాయి పెట్టనన్న డాడ్!

రాజకీయ పలుకుబడి, ఆర్థికంగా బలమైన నేపథ్యం ఉన్న కుటుంబం నుండి వచ్చిన ఆయుష్ శర్మకు హీరోగా మారడం సులభమని అందరూ భావిస్తారు. కానీ వాస్తవం దానికి భిన్నంగా ఉంది. తాను నటుడిగా మారాలను కుంటున్నట్లు తన తండ్రి అనిల్ శర్మకు చెప్పినప్పుడు ఆయన నుండి లభించిన స్పందన ఆయుష్‌ను ఆశ్చర్యపరిచిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నువ్వు హీరో కావాలనుకుంటే నీ కష్టంతో అవ్వు. నీ లాంచ్ సినిమా కోసం నేను ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయను అని ఆయన తండ్రి తెగేసి చెప్పాడుట. వారసత్వంగా వచ్చే అవకాశాల కంటే స్వయంకృషితో సంపాదించుకునే గుర్తింపుకే డాడ్ ప్రాధాన్యతనిచ్చారు. సాధారణంగా ఇలాంటి నేపథ్యం ఉన్నవారు తమ పిల్లల కోసం భారీ బడ్జెట్‌తో సినిమాలను నిర్మించి, గ్రాండ్‌గా లాంచ్ చేస్తుంటారు. అయితే ఆయుష్ తండ్రి మాత్రం తన కుమారుడికి నటనపై ఉన్న మక్కువ ఎంతవరకు నిజమో పరీక్షించాలనుకున్నారు. నీలో టాలెంట్ ఉంటే నీ అంతట నువ్వే నిరూపించుకో అని చెప్పడం ద్వారా ఆయుష్‌లో పట్టుదలను పెంచారు. ఇది ఆయుష్‌ను తన నటనపై, డాన్స్ , బాడీ లాంగ్వేజ్‌పై మరింత కష్టపడేలా చేసింది. తండ్రి నుండి ఆర్థిక సహకారం అందకపోయినా? తన లక్ష్యం వైపు అడుగులు వేయడంలో ఆయుష్ వెనకడుగు వేయలేదు. ఈ క్రమంలోనే సల్మాన్ ఖాన్ అండగా నిలిచి ఆయుష్‌ను లవ్‌యాత్రి సినిమాతో పరిచయం చేశారు. సల్మాన్ ఖాన్ తన బావమరిదిని లాంచ్ చేస్తున్నారని తెలిసినప్పుడు కూడా ఆయుష్ తండ్రి ఆశ్చర్యపోయారట. తన కుమారుడిలో సల్మాన్ ఖాన్ అంతటి స్టార్ హీరోకి ఏం కనిపించిందోనని పెద్దాయన సరదాగా వ్యాఖ్యానించారు. సల్మాన్ ప్రోత్సాహం ఉన్నప్పటికీ ఆయుష్ ప్రతి సినిమాకు తనను తాను కొత్తగా నిరూపించుకుంటూ వస్తున్నాడు. అంతిమ్ సినిమాలో ఆయుశ్ బాడీ ట్రాన్స్‌ఫర్మేషన్ , నటన ఆయనలోని పరిణతిని చాటి చెప్పాయి. ాశ్రీంశీ =ఖుఎ - ‘జన నాయగన్’ లీక్స్‌లో బిగ్ ట్విస్ట్..ఏం జరిగింది? సినీ పరిశ్రమలో నెపోటిజం గురించి చర్చ జరుగుతున్న తరుణంలో ఆయుష్ శర్మ తండ్రి తీసుకున్న నిర్ణయం అభినందనీయం. పిల్లలకు ఆస్తిపాస్తులు ఇవ్వడం కంటే వారి కాళ్ల మీద వారు నిలబడేలా ప్రోత్సహించడం గొప్ప విషయం.. తండ్రి పెట్టిన నిబంధన వల్లే ఆయుష్ శర్మకు సినిమా విలువ, అవకాశం వెనుక ఉండే కష్టం అర్థమయ్యాయి. ఇప్పుడు ఆయుశ్ చేసే సినిమాల ద్వారా పాత్రలోనూ ఆ కష్టం, అంకితభావం స్పష్టంగా కనిపిస్తున్నాయి. కేవలం స్టార్ హోదాను వాడుకోకుండా? ఒక నటుడిగా గుర్తింపు పొందడమే తన లక్ష్యమని ఆయుశ్ నిరూపిస్తున్నాడు. ఆయుష్ శర్మ ప్రయాణం సినీ రంగంలోకి రావాలనుకునే ఎంతోమంది వారసులకు ఓ లెసన్. తండ్రి రూపాయి పెట్టను అని అనడం శాపం కాదు. అది తనను తాను నిరూపించుకోవడానికి దక్కిన ఒక గొప్ప అవకాశం అని ఆయుష్ నిరూపించాడు. నేడు సొంత గుర్తింపు కోసం ఆయుశ్ చేస్తోన్న పోరాటం బాక్సాఫీస్ వద్ద కూడా సత్ఫలితాలను ఇస్తోంది. తన తండ్రి ఆశించినట్లుగానే కేవలం పేరు వెనుక ఉన్న ఇమేజ్‌తో కాకుండా తన టాలెంట్‌తో ఆయుష్ శర్మ బాలీవుడ్‌లో స్థిరపడతాడని ఆశిద్దాం.



# స్వర్గం కళ్ల ముందే బులుగు బికినీలో!



టాలీవుడ్ అందాల భామ ప్రగ్యా జైస్వాల్ ప్రస్తుతం మాల్దీవుల వెకేషన్‌లో విహరిస్తూ తన అభిమానులకు కనువిందు చేస్తోంది. నీలిరంగు బికినీలో సముద్రపు తీరాన దిగిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసిన ఈ భామ దీనికి అందమైన క్యాప్షన్ ఇచ్చింది. --ప్యారడైజ్ నుంచి చివరి ఫోటో-- అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ఈ ఫోటోల్లో ప్రగ్యా తన గ్లామర్‌తో నెటిజన్లను కట్టిపడేస్తోంది. కేవలం విహారయాత్ర కోసమే కాకుండా.. అక్కడి రిసార్టులకు పెద్ద ఎత్తున ప్రమోషన్స్ చేస్తూ మాల్దీవుల పర్యాటకాన్ని తనదైన శైలిలో ప్రోత్సహిస్తోంది. కరోనా మహమ్మారి కారణంగా గత కొన్నేళ్లుగా కుదేలైన పర్యాటక రంగం.. ముఖ్యంగా మాల్దీవుల్లోని ఎగ్జోటిక్ రిసార్టులు ఇప్పుడు తిరిగి పుంజుకుంటున్నాయి. ప్రగ్యా వంటి సెలబ్రిటీలు చేసే ఇటువంటి ప్రమోషన్స్ వల్ల పర్యాటకుల తాకిడి పెరిగి అక్కడి హోటళ్లు, రిసార్టుల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది. బాలీవుడ్ నుంచి టాలీవుడ్ వరకు పలువురు కథానాయికలు మాల్దీవుల రిసార్టుల ఆఫర్లను అందిపుచ్చుకుంటూ.. ఆ దీవుల అందాలను ప్రపంచానికి పరిచయం చేస్తున్నారు. ప్రగ్యా జైస్వాల్ గతంలోనూ తన సోషల్ మీడియా వేదికగా పలు అంతర్జాతీయ పర్యాటక ప్రాంతాలను ప్రమోట్ చేసింది. దుబాయ్, యూరోప్‌లోని కొన్ని బీచ్ రిసార్టులతో పాటు గోవాలోని లగ్జరీ హోటళ్ల కోసం ప్రగ్య గ్లామరస్ ఫోటోషూట్‌లలో పాల్గొంది. ముఖ్యంగా సముద్ర తీర ప్రాంతాల్లో బికినీలతో చేసే ప్రమోషన్స్ బ్రాండ్ వాల్యూను పెంచడమే కాకుండా.. పర్యాటకులలో ఆ లొకేషన్లపై విపరీతమైన ఆసక్తి పెరిగింది. ఈ రకమైన -ట్రావెల్ ఇన్‌ఫ్లుయెన్సింగ్- ఇప్పుడు సినీ తారలకు ఒక ప్రధాన ఆదాయ వనరుగా మారింది.

# ఆ స్టార్ హీరోకి జోడీగా సాహో బ్యూటీ!



బాలీవుడ్‌లో విభిన్నమైన కథలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరో విక్కీ కౌశల్. ప్రస్తుతం ఆయన అమర్ అశ్వత్థామ వంటి పౌరాణిక - చారిత్రక నేపథ్యం ఉన్న చిత్రాలపై దృష్టి సారించారు. ఈ క్రమంలోనే -మహావతార్- అనే భారీ ప్రాజెక్టును పట్టాలెక్కించబోతున్నారు. ఈ సినిమాలో విక్కీ కౌశల్ సరసన నటించేందుకు శ్రద్ధా కపూర్‌తో చిత్ర బృందం సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. ఈ ప్రచారంతో అభిమానుల్లో సరికొత్త కాంబినేషన్ పై ఆసక్తి నెలకొంది. ఇప్పటి వరకూ విక్కీ కౌశల్ - శ్రద్ధా కపూర్ ఇంతవరకు వెండితెరపై కలిసి నటించలేదు. ఇద్దరూ తమదైన శైలిలో నటనను పండించగల ప్రతిభావంతులు. సాహో- చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు కూడా దగ్గరైన శ్రద్ధ గ్లామర్ పాత్రలతో పాటు నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలను చేయడంలో దిట్ట. విక్కీ కౌశల్ పీరియాడిక్ లుక్స్‌లో పరకాయ ప్రవేశం చేస్తారనే పేరుంది. ఈ నేపథ్యంలో ఇద్దరూ ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తే ఆ కెమిస్ట్రీ వెండితెరపై అద్భుతమైన మ్యాజిక్‌ను క్రియేట్ చేయడానికి అవకాశం ఉంది. -మహావతార్- చిత్రం భారీ బడ్జెట్‌తో, ఉన్నత సాంకేతిక విలువలతో రూపొందుతోంది. ఇదొక చారిత్రక నేపథ్యం ఉన్న కథ కావడంతో పాత్రల ఎంపిక విషయంలో దర్శకుడు చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. శ్రద్ధా కపూర్ తనదైన రాజసంతో ఈ చిత్రంలోని పాత్రకు పూర్తి న్యాయం చేస్తుందని భావించి ఆమెను సంప్రదించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ప్రాథమిక చర్చలు ముగిశాయని త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని బాలీవుడ్ వర్గాల సమాచారం. సాధారణంగా పెద్ద సినిమాల్లో కొత్త కాంబినేషన్లు ప్రేక్షకులను థియేటర్లకు రప్పించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. రొటీన్ జంటల కంటే ఎప్పుడూ చూడని నటీనటులు కలిసి నటిస్తే ఆ సినిమాకు వచ్చే క్రేజ్ వేరుగా ఉంటుంది. విక్కీ కౌశల్ సీరియస్ పర్ఫార్మెన్స్‌కు శ్రద్ధా కపూర్ చరిష్మా తోడైతే అది సినిమాకు విజువల్ పరంగా , మార్కెట్ పరంగా ప్లస్ అవుతుంది.

## శాంతి నగర్ కొత్త సి.ఐ గా శంకర్



**అయిజ. సత్య వార్త**

శాంతినగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నియమితులు అయిన శంకర్ అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్ . ఎస్ .సంపత్ కుమార్ ని హైదరాబాదులోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే ను అందజేయడం జరిగింది .

## ఇంటర్మీడియట్ ఫలితాలు మీసేవ ద్వారా మొబైల్‌లో అందుబాటులోకి రానున్నాయి

### -తెలంగాణ వాట్సాప్ మీసేవ 580కి పైగా విభిన్న సేవలను అందిస్తోంది

### -తెలంగాణ మీసేవ సమాచార సాంకేతిక విప్లవంలో అగ్రగామిగా నిలుస్తోంది.

**సత్యవార్త ప్రతినిధి, గద్వాల :**

ఐటీఈడసీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు దార్శనిక నాయకత్వంలో, 18 నవంబర్ 2025న ప్రారంభించబడిన తెలంగాణ మీసేవ వాట్సాప్/ చాట్‌బాట్ ప్లాట్‌ఫామ్, రాష్ట్రంలో అత్యంత వేగంగా ఆదరణ పొందిన డిజిటల్ ప్రజా సేవా ఛానెళ్లలో ఒకటిగా నిలుస్తూ, 580కి పైగా ప్రభుత్వ సేవలకు వేగంగా విస్తరించింది.పౌరులు వాట్సాప్‌లో 8096958096 నంబర్‌కు మెసేజ్ పంపడం ద్వారా అన్ని సేవలను పొందవచ్చు.తన తాజా విస్తరణలో భాగంగా, తెలంగాణ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ (౮+దీ×జు) విద్యార్థులు ఏప్రిల్ 12, 2026 నుండి తమ బోర్డ్ పరీక్షల ఫలితాలను నేరుగా వాట్సాప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు,దీనికి పోర్టల్ లాగిన్ గానీ, సర్వీస్ సెంటర్ సందర్శన గానీ అవసరం లేదు.ఈ ప్లాట్‌ఫామ్ ఇంతకుముందు రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులకు ఇంటర్మీడియట్ మరియు ఎస్‌ఎస్సి హాల్ టిక్కెట్లను ఉచితంగా, తక్షణమే పొందేందుకు వీలు కల్పించింది.వాట్సాప్‌లో మీ దీ×జు ఫలితాన్ని డౌన్‌లోడ్ చేసుకునే విధానం:1. 8096958096 నంబర్‌ను మీ కాంటాక్ట్స్‌లో '›MeeSeva Telanganaµ' అని సేవ్ చేసుకోండి. 2. వాట్సాప్ ఓపెన్ చేసి, మీసేవ చాట్‌బాట్‌ను ప్రారంభించడానికి "ఎఱ" అని పంపండి. 3. '›BIE Exam Resul" అని టైప్ చేసి, ఓపెన్ సర్వీస్‌పై ట్యాప్ చేయండి. 4. మీ రోల్ నంబర్‌ను నమోదు చేసి, సంవత్సరం (1వ / 2వ) మరియు స్ట్రీమ్ (జనరల్ / వొకేషనల్) ఎంచుకోండి 5. సబ్మిట్ చేయండి --- మీ ఫలితం తక్షణమే వాట్సాప్‌లో పంపబడుతుంది"మీసేవ వాట్సాప్ కేవలం ఒక సౌకర్యం మాత్రమే కాదు --- ఇది పౌరులు ప్రతిరోజూ ఉపయోగించే వేదికపైకి పరిపాలనను చేరవేయడం," అని తెలంగాణ ప్రభుత్వ ఐటీఈడసీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు అన్నారు.

## అసమానతలను తొలగించేందుకు పోరాటం చేసిన పూలే



**సత్యవార్త, గద్వాల :**

సమాజంలోని అసమానతలను తొలగించేందుకు మహాత్మా జ్యోతిబాపూలే తన జీవితాంతం కృషి చేశారని అదనపు కలెక్టర్ నర్సింగరావు కొనియాడారు.శనివారం మహాత్మా జ్యోతిబాపూలే 200వ జయంతి సందర్భంగా జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గద్వాల ఐడిఓసి వద్ద పూలే చిత్రపటానికి అధికారులు, ప్రజా సంఘాల నేతలు పూలమాలలు వేసి పూజలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పూలే చిన్నతనం నుంచే ఛత్రపతి శివాజీ, జార్జి వాషింగ్టన్ మొదలగువారి జీవిత చరిత్రలను చదవడం వలన అతనిలో దేశభక్తి, సామాజిక స్పృహ, నాయకత్వ లక్షణాలు అలవడ్డాయన్నారు. అప్పటి సమాజంలో నిమ్న కులాల ప్రజలు వెనకబడడానికి కారణం విద్య లేకపోవడమేనని భావించి పాఠశాలలు నెలకొల్పడమే కాక పూలే స్త్రీ విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. తన భార్య సావిత్రిబాయి పూలేకు చదువు నేర్పించి బాలికల పాఠశాలలో ఆమెను ఉపాధ్యాయురాలిగా నియమించినట్లు చెప్పారు. కుల వ్యవస్థను వ్యతిరేకిస్తూ గులాం గిరి అనే పుస్తకాన్ని పూలే రచించడం జరిగిందన్నారు. 1878వ సంవత్సరంలో పూణేలో సత్య శోధక సమాజాన్ని స్థాపించి స్త్రీ, పురుష లింగ వివక్షతను ఆయన తీవ్రంగా విమర్శించారని పేర్కొన్నారు. అంతకుముందు గద్వాల బస్టాండ్ సమీపంలో ఉన్న మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహానికి అదనపు కలెక్టర్ నర్సింగరావు, డిఎస్పి మొగిలయ్య, పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు, ఇతర అధికారులు, ప్రజా సంఘాల నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నుషిత, ఇతర అధికారులు, ప్రజా సంఘాల నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ఎత్తివేతకు ప్రభుత్వ కుట్ర -- ABVP




**పెబ్బేరు ఎప్రిల్ 11సత్యవార్త ప్రతినిధి**

పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను అందించేందుకు అమలులో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకంను ఎత్తివేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదని, దీనిని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ూదీవూ) తీవ్రంగా ఖండిస్తున్నట్లు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి శివకుమార్ తెలిపారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు గౌరవ హైకోర్టును ఆశ్రయించగా, ఈ అంశంపై ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని కోర్టు పలుమార్లు ఆదేశించినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం వల్లే విద్యార్థుల నుండే ఫీజులు వసూలు చేసుకోవచ్చని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఇది ఉద్దేశపూర్వకంగా తీసుకున్న చర్యగా, పథకాన్ని నిర్వీర్యం చేయడంలో భాగమని విమర్శించారు.ఈ పథకం ద్వారా లక్షలాది పేద విద్యార్థులు ఇంజనీరింగ్, మెడిసిన్, ఫార్మసీ, లా వంటి కోర్సులు పూర్తి చేసి దేశ విదేశాల్లో స్థిరపడుతున్నారని, వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా పేద విద్యార్థులకు ఉన్నత విద్య దూరమవుతున్న పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి సంవత్సరం సుమారు 14 లక్షల మంది విద్యార్థులు ఈ పథకంపై ఆధారపడి విద్యను కొనసాగిస్తున్నారని, అడ్మిషన్ సమయంలో ప్రభుత్వం ఫీజులు చెల్లిస్తుందన్న నమ్మకంతోనే విద్యార్థులు చేరుతున్నారని తెలిపారు. అయితే, సుమారు ?10,000 కోట్ల బకాయిలు విడుదల చేయకుండా ప్రభుత్వం విద్యార్థులను మోసం చేస్తోందని ఆరోపించారు.విద్యపై పెట్టుబడి రాష్ట్ర, దేశ అభివృద్ధికి అవసరమైన మానవ వనరుల సృష్టి కోసం ఉపయోగపడుతుందని, దీనిని ఉచిత పథకంగా చూడకూడదని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు విరుద్ధంగా ప్రస్తుత ప్రభుత్వం వ్యవహరిస్తోందని, పేద విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటోందని మండిపడ్డారు.ప్రభుత్వం వెంటనే బకాయిలు విడుదల చేసి, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ూదీవూ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులు, విద్యార్థులు మరియు సమాజం మొత్తం ఈ విద్యా వ్యతిరేక విధానాలపై స్పందించి, జరగబోయే ఉద్యమాలకు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి ఇటిక్యాల శివ ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నంబావి లో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటుకు కృషి చేస్తాను

### -హైకోర్టున్యాయమూర్తి నాగర్ కర్నూల్ డిస్ట్రిక్ అడ్మినిస్ట్రేటివ్ జడ్జి తిరుమలా దేవి-జిల్లా న్యాయస్థానం పని తీరు అభినందనీయం

**సత్యవార్త నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11**

కొల్లాపూర్ తాలూకా చిన్నంబావి మండలం లో కొత్తగా జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేసేందుకు తన వంతు కృషి చేస్తానని హైకోర్టు న్యాయమూర్తి మరియు నాగర్ కర్నూల్ డిస్టిక్ అడ్మినిస్ట్రేటివ్ జడ్జి తిరుమలా దేవి పేర్కొన్నారు.జ్యూడిషియల్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్ నిర్వహణలో భాగంగా శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కోర్టు లో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె జ్యూడిషల్ ఆఫీసర్స్ ను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ జిల్లా కోర్టులకు నేను పరిపాలన న్యాయమూర్తిగా నియామకం అయిన తర్వాత నిర్వహిస్తున్న కార్యక్రమానికి జ్యుడీషియల్ ఆఫీసర్స్ అధిక సంఖ్యలో పాల్గొనడం అభినందనీయమని అన్నారు. కోర్టులో చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించడం అభినందనీయమనీ అన్నారు. దీనికోసం కృషి చేసిన జిల్లా జడ్జి రమాకాంత్ ను అభినందించారు. అంత కంటే ముందు గా జిల్లా ప్రధాన న్యాయమూర్తి రమాకాంత్ మాట్లాడుతూ జిల్లా పరిధిలోనీ నాగర్ కర్నూల్ తో పాటు కొల్లాపూర్, కల్వకుర్తి, అచ్చంపేట కోర్టు లలో పెండింగ్ లో ఉన్న కేసులను త్వరిత గతిన పరిష్కరించేందుకు న్యాయ వాదులు చాలా బాగా సహకరించారని, కేసు రెడీ నా అని అడిగితే అంతే ఉత్సాహం తో ముందుకు వచ్చి పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరించేందుకు న్యాయ వాదులు పూర్తి సహకారం అందించారని అన్నారు. అయితే నాగర్ కర్నూల్ పట్టణంలో ఉన్న కోర్టు బిల్డింగ్ కొత్తగా అదనపు అంతస్తు నిర్మాణం జరుగుతుండటం ఆగస్ట్ మాసం లోపు న్యాయవాదులు ఒకే ఫ్లోర్ కింద పని చేసుకునే అవకాశం ఉ



ందని అన్నారు. ఇక కల్వకుర్తి, అచ్చంపేట పట్టణాలలో అదనపు కోర్టు భవన నిర్మాణం చేపట్టాలని అందుకు అడ్మినిస్ట్రేటివ్ జడ్జి సహకారం కావాలని కోరారు. తర్వాత జిల్లాలో ఒక్కటే సబ్ కోర్టు ఉండడం కొంత కేసుల పరిష్కారానికి అంతరాయం ఏర్పడుతుందని, మరొక సబ్ కోర్టు మంజూరు చేస్తే కేసుల సత్వర పరిష్కారానికి వీలవుతుందని అన్నారు. బదులుగా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి మాట్లాడుతూకోర్టుల పరిధిలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రధాన న్యాయస్థానం సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు.మీరు చెబుతున్న ప్రపోజల్సు అన్నింటిని అమలు చేసే విధంగా కృషి చేస్తానని అన్నారు.జిల్లా నుండి ఇప్పటివరకు ఎలాంటి బర్నింగ్ ఇష్యూస్ ఫేస్ చేయలేదని,పెండింగ్ కేసుల పరిష్కారం విషయంలో జుడిషియల్ ఆఫీసర్స్ పనితీరు అభినందనీయంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో పోక్సో స్పెషల్ జడ్జి నజీమా సుల్తానా తోపాటు అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్, నాగర్ కర్నూల్ ప్రెసిడెంట్ లు, సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## యుద్ధాలకు వ్యతిరేకంగా ప్రపంచ శాంతికై అన్ని వర్గాల ప్రజలు పోరాడాలి,కె.వి.ఎల్

**వనపర్తి సత్యవార్త బ్యూరో (ఏప్రిల్ 11)**

ప్రపంచ శాంతి కొరకై అన్ని వర్గాల ప్రజలు పోరాడాలని అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కె.వి.ఎల్ ఉన్నారు. వనపర్తి జిల్లా కమిటీ సమావేశం ఎత్తం శివ అధ్యక్షతన శనివారం లిటిల్ బర్డ్స్ స్కూల్ లో నిర్వహించారు.ఆ సమావేశానికి కె.వి.ఎల్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ శాంతిని కోరుకునే ప్రగతిశీలులు ఎవరి రాజకీయాలు వారికున్నప్పటికీ రాజకీయాలకు అతీతంగా ఏ.ఐ.పి.ఎస్.ఓ లో సభ్యులుగా చేరి ప్రపంచ యుద్ధానికి వ్యతిరేకంగా సామ్రాజవాదానికి వ్యతిరేకంగా మానవజాతి ప్రగతి కోసం జరిగే ప్రపంచశాంతి ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.శాంతి తనంతట తాను రాదని ప్రజల జ్ఞాపకం ఉంచుకోవాలని మంచి కోరికల ద్వారా మాత్రమే శాంతి సంపాదించుకోవడం సాధ్యం కాదు, శాంతి కోసం పోరాటం జరపాలి అని ప్రఖ్యాత రచయిత ఎర్నకోవా, వి. రాత్నికోవ్ చెప్పారన్నారు. జిల్లాలో సభ్యత్వాన్ని పూర్తిచేసుకుని రాష్ట్ర మహాసభలకు జాతీయ మహాసభలకు సన్నద్ధం కావాలన్నారు. పశ్చిమాసియాలో ఇప్పుడు జరుగుతున్న యుద్ధాలు ప్రపంచ యుద్ధంగా మారకముందే పరస్పర చర్చల ద్వారా వాటిని వెంటనే ఆపివేయాలన్నారు.ఈ కార్యక్రమంలో



ప్రజా కవి జనజాల, ఏఐపీఎస్ఓ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ శెట్టి, గట్టు యాదవ్, విజయ రాములు, సహాయ కార్యదర్శులు భరత్, రమేష్, గోపాలకృష్ణ, అనంతరాజు, కృష్ణయ్య, రాంబాబు, రవి, అశోకు, లక్ష్మి, రవీందర్, శ్యాంసుందర్,రాజశేఖర్, చందు, వంశీ, నరేందర్ రెడ్డి, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచు పెళ్లికి పెళ్లి కనుక అందజేసిన శటమోని రామచంద్రయ్యా యాదవ్

**శ్రీరంగాపూర్/ వనపర్తి, ఏప్రిల్ 11(సత్యవార్త):**

శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని 5వ వార్డు కాలనీకి చెందినకుమ్మరి చంద్రకళ ఌ/శ్రీ శివ వారి కుమార్తె పెళ్లికి నూతన వస్త్రాలు అందజేసిన శటమోని రామచంద్రయ్య యాదవ్ వారు మాట్లాడుతూ ప్రతి ఆడపిల్ల పెళ్లి ప్రధానం రోజు ఆడపిల్ల కు పెళ్లికనుకగా చీరను పెట్టడం జరుగుతుంది అనీ వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శటమోని రామచంద్రయ్యా యాదవ్,శ్రీరంగాపూర్ పట్టణ అధ్యక్షులు కుమ్మరి గోవిందు, 5వ వార్డు మెంబర్ కుమ్మరి రాజ్యలక్ష్మి, సురేష్, టౌన్ ఉపాధ్యక్షులు రామరాజు,బహుజన రమేష్,తదితరులు పాల్గొన్నారు.



## ఐ డ పి ఆర్ జె డి. డి ఎస్ జగన్ మరియు మాజీ ఎంపీ సీతారాం నాయక్ ని కలిసిన ట్రైబల్ జర్నలిస్ట్ లు



**సత్య వార్త వరంగల్ ఏప్రిల్ 11**

వరంగల్ శివారులోని ధరావత్ సుజాత రాంచందర్ నాయక్ కుమారుడు కోడలు ఫంక్షన్ కు ఐడ అండ్ పిఆర్ డిపార్ట్మెంట్ జాయింట్ డైరెక్టర్ డి ఎస్ జగన్ హాజరు కావడం తో .ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ ఆధ్వర్యంలో.. మర్యాదపూర్వకంగా కలిశారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సీతారాం నాయక్, రాష్ట్ర అధ్యక్షులు బాలాజీ నాయక్, రాష్ట్ర కార్యదర్శి లావుడ్య రాజు నాయక్, కోరిక సునీల్ కుమార్ ఆర్ ఐ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం రిపేర్లు... సవాలే...



**కరీంనగర్, ఏప్రిల్ 11 :** ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా కాళేశ్వరం ప్రాజెక్టు గు రించి చర్చనీయాంశంగా మారింది. కాళేశ్వరం ప్రాజెక్ట్ పునరుద్ధరణలో సమయమే ప్రస్తుతం అదిపెద్ద సవాల్‌గా మారింది. వరదల సీజన్ వేగంగా దగ్గరపడుతున్న నేపథ్యంలో, పరిమిత గడువులోనే విస్తృత స్థాయి మరమ్మతులు పూర్తి చేయాల్సిన పరిస్థితి అధికారుల ముందుంది. ఒకవైపు దెబ్బతిన్న బరాజ్‌లు, పంప్ హౌస్‌లో సాంకేతిక సమస్యలు, మరోవైపు క్లిష్టమైన ఇంజినీరింగ్ పనులు.. ఈ రెండింటినీ సమాంతరంగా పూర్తి చేయడం పెద్ద పరీక్షగా మారింది. అయితే ప్రాజెక్టులోని బరాజ్‌ల కుంగుబాటు కారణంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో చుక్క నీరు కూడా ఎత్తిపోయని విషయం తెలిసిందే. తాజాగా సీఎం రేవం త్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతుల పురోగతిపై సమీక్షించిన నేపథ్యంలో ప్రాజెక్టు వినియోగంలోకి రావడంపై ఆసక్తి నెలకొంది.కానీ రాబోయే రెండు, మూడు నెలల్లో వానాకాలం సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మరమ్మతులు గడువులో పూర్తవుతాయా అన్న ఉత్కంఠ రాష్ట్రవ్యాప్తంగా నెలకొంది. నిర్ణీత గడువులోగా మరమ్మతు పనులు పూర్తి కావడంపై సాగునీటి నిపుణులు సైతం అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇలాంటి కీలక సమయం లో ప్రాజెక్టు పనులను యుద్ధ ప్రాతిపదికన వేగవంతం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడంతో రైతుల్లో కొత్త ఆశలు చిగురించాయి.ఇదిలా ఉండగా మరోవైపు నిర్మాణ సంస్థలు పునరుద్ధరణ పనులకు ముం దుకు వస్తాయా అన్న సందిగ్ధత కూడా తెరపైకి వస్తుంది. గతంలో ఎదురైన సాంకేతిక లోపాలు, ఇప్పటికే కాళేశ్వరం నీళ్లు అందక లక్షల ఎకరాల సాగు అనిశ్చితిలో పడిన నేపథ్యంలో కాళేశ్వరం ప్రాజెక్టు భవిష్యత్ కీలకంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న గడువులోగా, వరదలు రాకముందే ఈ మరమ్మతులు పూర్తుతైనే రైతులకు ఊరట, లేకపోతే వ్యవసాయ రంగానికి మరో పెద్దదెబ్బ తప్పదనే భావన మరింత బలపడుతోంది.కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సీఎం రేవంత్‌రెడ్డి తాజా సమీక్ష, పనులు వేగవంతం చేయాలన్న కఠిన ఆదేశాలతో రైతుల్లో మళ్లీ ఆశ లు చిగురిస్తున్నా యి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో లక్షల ఎకరాల సాగు పూర్తిగా ఈ ప్రాజెక్ట్‌పై ఆధారపడటంతో, మరమ్మతులు త్వరగా పూర్తుతై నీటి సరఫరా పునరుద్ధరించే నమ్మకం రైతాంగంలో కొంత ఊరటనిస్తోంది. గతంలో ఈ ప్రాజెక్ట్ ద్వారా సాగునీరు అందిన సమయంలో పంటల దిగుబడులు పెరిగిన అనుభవం రైతులకు ఉన్నందున ఈసారి కూడా అదే పరిస్థితి తిరిగి వస్తుందన్న ఆశ స్పష్టంగా కనిపిస్తోంది.అయితే ఈ ఆశలతోపాటు ఆందోళ నకర పరిస్థితులు కూడా కనిపిస్తున్నాయి. గతం లో మేడిగడ్డ వంటి కీలక భాగాల్లో తలెత్తిన సాం కేతిక లోపాలు, మరమ్మతుల్లో జరిగిన ఆలస్యం రైతుల విశ్వాసాన్ని దెబ్బతీశాయి. ఇప్పటికీ పూర్తిస్థాయి పునరుద్ధరణపై స్పష్టత లేకపోవడం, ప నుల పురోగతిపై అధికారికంగా వెల్లడయ్యే వివరాలు పరిమితంగా ఉండటం రైతుల్లో అనుమా నాలను పెంచుతోంది. ఈసారి నిజంగా గడువులో పూర్తవుతాయా? అనే ప్రశ్న గ్రామాల్లో చర్చనీయాంశంగా మారింది.కాళేశ్వరం ప్రాజెక్ట్ పునరుద్ధరణలో నిర్మాణ సంస్థల స్పందన అత్యంత కీలకంగా మారింది. భారీస్థాయిలో సాంకేతిక మరమ్మతులు, నిర్మాణపరమైన పనులు అవసరమవుతున్న నేపథ్యం లో సంస్థలు ముందుకు వస్తాయా అన్నది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా నిలిచింది. గతంలో ఎదురైన సాంకేతిక సమస్యలు, ప్రాజెక్ట్‌పై ఏర్పడిన ప్రతిష్ఠాత్మక ఒత్తిడి, ఆర్థిక లావాదేవీల అనిశ్చితి కలిసి కాంట్రాక్టర్లలో అభద్రతాభావం నెలకొంది.ముఖ్యంగా మేడిగడ్డ వంటి కీలక నిర్మాణాల్లో లోపాలు బయటపడిన తర్వాత, మరమ్మతులు సాధారణ పనులు కాకుండా అత్యంత క్లిష్టమైన ఇంజినీరింగ్ సవాళ్లుగా మారాయి. ఇలాంటి పనులకు నైపుణ్యం ఉన్న సంస్థలు మాత్రమే ముందుకు రావాల్సి ఉండగా, వాటి సంఖ్య పరిమితంగా ఉండటం కూడా ఒక సమస్యగా మారింది. ఇక చెల్లింపుల విషయంలో అస్పష్టత, గ్యారంటీలు, అదనపు ఖర్చుల భారం ఎవరు భరిస్తారు? అన్న అంశాలు కూడా కీలకంగా మారాయి.ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీలు, ప్రోత్సాహకాలు ప్రకటిస్తేనే సంస్థలు ముందుకు వచ్చే అవ కాశం ఉందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి.

Publisher, Printer, Owner Tatikonda Krishna, H.No 2-17-100, JaiBheemnagar, Kollapur Village & Mandal, Mahabubnagar Dist (TS) 509102 Printed at Shiva Sai Printers, H.No 4-10-58, 59 Ramnagar,Mahabubnagar-509001.
Published From H.No 2-17-100, JaiBheemnagar, Kollapur Village & Mandal, Mahabubnagar Dist (TS) Ph:08542-250511,9440752375 e mail satyavartha@rediffmail.com, Editor:Tatikonda Krishna